

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 26, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






# ప్రజల హృదయాల్లో కృష్ణబాబు...

2లో



అఆ.. అక్షరమాలకి ఓనమాలు నేర్పిన ఆ చేతులు సమాజసేవ కోసం మరో పది మందికి చేయూత నిచ్చింది. గురువుగానే కాదు మారు మూల గూడేపోల్ల జీవితాల్లో వెలుగులు నింపిన ఆ నిస్వార్థ సేవాగుణం, ఆదివాసీలకు వెలుగు కొర వడిన చోట మారుమూల ప్రాంతాల్లో ఒక దీపమై వెలిగింది. ఆకలితో అలమటించే అన్నార్తు లకు బుక్కెడు బువ్వ పెట్టే చేయిగా నిలిచింది. ఆపదలో కన్నీరు కార్చిన కళ్లకు ధైర్యం చెప్పే ఓ ఆసరాగా నిలిచింది. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, "అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ" ఆధ్వర్యంలో వెలకట్టలేని సేవలు ఎన్నో అందించిన ఆ అలుపెరగని బాటసారి పేరు పీర్ల కృష్ణబాబు. ఆయన సేవలకు అంతర్జాతీయ గుర్తింపు దక్కడంతో పీర్ల కృష్ణ బాబు పేరు ఇప్పుడు మన్యంలో మారుమోగుతోంది.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో
ప్రభాత వార్త



## "ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ అకాడమీ" సమాజ సేవకుడిగా గుర్తింపు

- సేవలకు గుర్తింపుగా "గౌరవ డాక్టరేట్ " ప్రధానం..
- అంతర్జాతీయ గుర్తింపుతో ఏజెన్సీలో మారుమోగుతున్న కృష్ణ బాబు
- "అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ"తో ప్రారంభమైన మానవతా ప్రయాణం
- కరోనా సమయంలో విస్తృత సేవలకు గుర్తింపు
- మంత్రి సీతక్క స్ఫూర్తితోనే సమాజ సేవలు : పీర్ల కృష్ణబాబు



# అందరి నోట గణపతి ఎక్కడ..?

2లో

ఐదు దశాబ్దాల విప్లవ రాజకీయ ప్రస్థానం
బస్తర్ వేదికగా ఎన్నో పోరాటాలు,వ్యూహాలు
కొన్ని ఏళ్ళుగా నిశ్శబ్దం నీడన మౌన పోరాటం..
అజ్ఞాతం అంచుల నుండి హద్దులు దాటేశాడా..
సొంత వారికి తెలియని చీకటి రహస్యమా..
ఎన్‌కౌంటర్లు, లొంగుబాటులతో పలుచపడ్డా కీకారణ్యం
ఇప్పుడు అందరి చూపు దాగివున్న ఆ ఒంటరి వైపు
మిలియన్ల ప్రశ్న 75ఏళ్ళ కురువృద్ధుడు ఏమైనట్టు



వరంగల్ సిటి ప్రభాతవార్త : పెన్ను చేత పట్టి పాఠాలు బోధించే పంతులు. పెన్ను తో కాదు ఈ సమాజాన్ని మార్చేది గన్ను తోనే సాధ్యం మంటూ సుధీర్ఘ కాలం పాటు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎన్నో ఒడిదుడుకుల నడుమ తన పోరాటం కొనసాస్తున్న వ్యక్తి ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియాస్ గణపతి. కొండపల్లి సీతా రామయ్య, నల్ల ఆదిరెడ్డి ఆశాయాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు సిద్ధాంత భావజాలాన్ని అంది పుచ్చుకుని పోరాటాలు వైపు వెళ్ళి ఏనాడూ మళ్ళీ వెను తిరిగని పంతంతో తనకంటూ ఒక స్థిరత్వాన్ని స్థాపించికున్నాడు.

# ప్రాణాలు పోయిన పట్టించుకోరా.?



2లో

హడావుడి ఎక్కువ,ఆచరణ తక్కువ
వృధాగా పడి ఉన్న డివైడర్ దిమ్మలు

హసన్ పర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : హసన్ పర్తి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఎంతోమంది యువతి యువకులు తమ విలువైన ప్రాణాలను రోడ్డు ప్రమాదాలలో కోల్పోయిన సంఘటనలు అనేకం. ఓ ప్రాణం పోయినప్పుడు రాజకీయ నాయకులు తమ తత్వ కార్యకర్తలతో చేసే హడావుడి అంతా ఇంత కాదు. ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన యాదవ యువతి రోడ్డు ప్రమాదంలో మరణించినప్పుడు స్థానిక రాజకీయ నాయకులు తమ తమ పార్టీ అది నాయకులతో చేసిన హడావుడి చూస్తే హసన్ పర్తి గుండా వెళ్లిన జాతీయ రహదారి ఎర్రగట్టుగుట్ట క్రాస్ నుంచి సీతంపేట క్రాస్ వరకు వెడల్పు చేసి డివైడర్ ను నిర్మించడం జరుగుతుందని ఆశపడ్డ ప్రజానీకానికి నిరాశ మిగిలిందని చెప్పవచ్చు.

# ప్రజల హృదయాల్లో కృష్ణబాబు...

“ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ అకాడమీ“ సమాజ సేవకుడిగా గుర్తింపు

సేవలకు గుర్తింపుగా “గౌరవ డాక్టరేట్ “ ప్రధానం..

అంతర్జాతీయ గుర్తింపుతో ఏజెన్సీలో మారుమోగుతున్న కృష్ణ బాబు

“అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ”తో ప్రారంభమైన మానవతా ప్రయాణం

కరోనా సమయంలో విస్తృత సేవలకు గుర్తింపు

మంత్రి సీతక్క స్ఫూర్తితోనే సమాజ సేవలు. పీర్ల కృష్ణబాబు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** అఆ.. అక్షరమాలకి ఓనమాలు నేర్పిన ఆ చేతులు సమాజసేవ కోసం మరో పది మందికి చేయూతనిచ్చింది. గురువుగానే కాదు మారుమూల గూడేపోల్ల జీవితాల్లో వెలుగులు నింపిన ఆ నిస్వార్థ సేవాగుణం, ఆదివాసీలకు వెలుగు కొరవడిన చోట మారుమూల ప్రాంతాల్లో ఒక దీపమై వెలిగింది. ఆకలితో అలమటించే అన్నార్తులకు బుక్కెడు బువ్వ పెట్టే చేయిగా నిలిచింది. ఆపదలో కన్నీరు కార్చిన కళ్లకు ధైర్యం చెప్పే ఓ ఆసరాగా నిలిచింది. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, “అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ“ ఆధ్వర్యంలో వెలకట్టలేని సేవలు ఎన్నో అందించిన ఆ అలుపెరగని బాటసారి పేరు పీర్ల కృష్ణబాబు. ఆయన సేవలకు అంతర్జాతీయ గుర్తింపు దక్కడంతో పీర్ల కృష్ణ బాబు పేరు ఇప్పుడు మన్యంలో మారుమోగుతోంది.

### గురువు నుంచి సమాజ సేవకుడిగా...

తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జీవితానికి మార్గం చూపుతాడని అంటారు. ఆ మాటను ఆచరణలో చూపించిన గురువు పీర్ల కృష్ణబాబు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు అక్షరాలు నేర్పుతూనే జీవిత విలువలను బోధిస్తున్నారు. పాఠశాల గదిలో గురువుగా నిలుస్తూనే సమాజంలో సేవకుడిగా మారి అనేక మందికి మార్గదర్శకుడిగా నిలిచారు. విద్యార్థుల్లో మంచి అలవాట్లు పెంపొందిస్తూ చదువుపట్ల ఆసక్తి కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానానికి మరింత గౌరవం తీసుకువచ్చిన వ్యక్తిగా ఆయన పేరు నిలిచింది. మారుమూల గిరిజన గ్రామాల్లో పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి సేవలందించిన పీర్ల కృష్ణబాబు సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ప్రాంత ప్రజలకు గర్వకారణంగా మారింది. గిరిపుత్రునిగా జన్మించి గిరిజనుల మధ్య పెరిగిన ఆయన, అదే నేల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో సమాజ సేవనే లక్ష్యంగా మార్చుకున్నారు.

### “అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ”తో ప్రారంభమైన మానవతా ప్రయాణం

ఆహారం లేని వారికి అన్నం.. బట్టలు లేని వారికి వస్త్రం.. ఆశ లేని వారికి ధైర్యం.. అనే కోణంలో ఆదివాసి మిత్రుల మానవత అసోసియేషన్ సహకారంతో ”అమ్మ” స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ములుగు జిల్లా నుంచి తూర్పు గోదావరి ఏజెన్సీ ప్రాంతాల వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అడవుల్లో కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి గిరిజన గ్రామాల్లో సహాయం అందించారు. గోదావరి వరదలు ముంచెత్తిన సమయంలో గిరిజన గ్రామాల్లోకి వెళ్లి సహాయం అందించారు. వరద బాధితులకు ఆహారం, బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు 55 గ్రామాల్లో 3,788 కుటుంబాలకు రూ.30 లక్షలకు పైగా విలువైన సహాయం అందించారు. అగ్ని ప్రమాదాలకు గురైన కుటుంబాలకు కూడా సహాయం అందించారు. పేదల కష్టాల్లో ముందుండి అండగా నిలిచారు.



కరోనా సమయంలో విస్తృత సేవలకు గుర్తింపు

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఇళ్లకే పరిమితమైన వేళ కూడా పీర్ల కృష్ణబాబు సేవలు ఆపలేదు. ఎవరూ ముందుకు రాని పరిస్థితుల్లో కూడా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించారు. ఆకలితో అలమటిస్తున్న పేదలకు ఆహారం అందించారు. మందులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వేలాది కుటుంబాలకు సహాయం అందించి భరోసాగా నిలిచారు. కరోనా బాధిత కుటుంబాలకు వైద్య సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆశయం ముందు అలసట తెలియని అడుగులు ఎన్నో వేశారు. వాజేడు ప్రాంతంలోని కొండలపై ఉన్న పెనుగోలు మారుమూల గిరిజన గ్రామానికి కాలినడకన మంత్రి సీతక్క తో వెళ్లి సహాయం అందించారు. కొండలు, అడవులు దాటి గిరిజనులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్న ప్రజల దగ్గరకు వెళ్లడం ఆయనకు అలవాటైంది. సేవ చేయడం ఆయనకుని త్యకర్తవ్యంగా మారింది. మంత్రి సీతక్క అడుగుజాడలలో అనేక సేవా కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారు.



మానవతా విలువలకు ప్రతిరూపం

పదవులు, ప్రతిష్ఠల కోసం కాకుండా మానవత కోసం పనిచేయడం ఆయన ప్రత్యేకత. జాలి, దయ, ప్రేమ, కరుణలను ఆచరిస్తూ అవసరంలో ఉన్న వారికి తోడుగా నిలుస్తున్నారు. అక్షరాలు నేర్పే గురువుగానే కాకుండా సమాజాన్ని మేలుకొలిపే మార్గదర్శకుడిగా ఎదిగారు. పుట్టిన నేల రుణం తీర్చుకున్న సేవాభావి వ్యక్తిగా గుర్తింపు పొందారు.

### అంతర్జాతీయ గుర్తింపు

సామాజిక సేవలు, యువజన అభివృద్ధి రంగాల్లో చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ “ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ అకాడమీ“ సంస్థ పీర్ల కృష్ణబాబును గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసింది. 2026 మార్చి 5న నిర్వహించే కార్యక్రమంలో ఈ గౌరవాన్ని ప్రదానం చేయనున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో చేసిన సేవలకు ఇది అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది.

### మంత్రి సీతక్క స్ఫూర్తితోనే సమాజ సేవలు : పీర్ల కృష్ణబాబు.

మంత్రి సీతక్క స్ఫూర్తితో సమాజ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాను. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటు పేదలు, గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తూ సేవా కార్యక్రమాలను విస్తరింపజేస్తున్నాను. మంత్రి సీతక్క సేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకుని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నాను. ప్రజలతో మమేకమై వారి అవసరాలకు అండగా నిలవడమే లక్ష్యం. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం పెంచుతూ, సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేశాను.

### మరెందరికో స్ఫూర్తిగా పీర్ల కృష్ణబాబు సేవలు

అక్షరాలు నేర్పిన గురువు.. ఆపదలో అండగా నిలిచిన మనిషి.. అడవుల్లో వెలుగునింపిన సేవాభావి.. అనే పేరును సంపాదించిన పీర్ల కృష్ణబాబు సేవలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. గిరిజనగూడెంలో జన్మించి, గిరిజనుల హృదయాల్లో నిలిచిన పీర్ల కృష్ణబాబు రాబోవు రోజుల్లో మరిన్ని సేవలతో అంతర్జాతీయ అవనికపై పుట్టినగడ్డ కి ఖ్యాతి తేవాలని అడవి బిడ్డలు కోరుతున్నారు.

# ప్రాణాలు పోయిన పట్టించుకోరా?

హడావుడి ఎక్కువ, ఆచరణ తక్కువ.

వృధాగా పడి ఉన్న డివైడర్ దిమ్మలు.

**హసన్ పర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** హసన్ పర్తి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఎంతోమంది యువతి యువకులు తమ విలువైన ప్రాణాలను రోడ్డు ప్రమాదాలలో కోల్పోయిన సంఘటనలు అనేకం. ఓ ప్రాణం పోయినప్పుడు రాజకీయ నాయకులు తమ తత్వ కార్యకర్తలతో చేసే హడావుడి అంతా ఇంత కాదు. ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన యాదవ యువతి రోడ్డు ప్రమాదంలో మరణించినప్పుడు స్థానిక రాజకీయ నాయకులు తమ తమ పార్టీ అది నాయకులతో చేసిన హడావుడి చూస్తే హసన్ పర్తి గుండా వెళ్లిన జాతీయ రహదారి ఎర్రగట్టుగుట్ట క్రాస్ నుంచి సీతంపేట క్రాస్ వరకు వెడల్పు చేసి డివైడర్ ను నిర్మించడం జరుగుతుందని ఆశపడ్డ ప్రజానీకానికి నిరాశ మిగిలిందని చెప్పవచ్చు. ప్రజల ఆవేదనను నీరు గార్చే విధంగా తాత్కాలిక డివైడర్ బిల్లలను కొంత దూరం వరకు రోడ్డు మధ్యలో అమర్చి చేతులు దులుపుకున్నారు. మిగిలిన డివైడర్ బిళ్ళలను రోడ్డుకిరువైపులా వృధాగా పడేసి వెళ్లిన అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివైడర్లు అమర్చక పోవడం వలన సినిమా హాల్ సమీపంలో ఓ కూరగాయల వ్యాపారి రోడ్డు ప్రమాదంలో నిర్దాక్షిణ్యంగా తన ప్రాణాలను కోల్పోవడం జరిగింది. పక్కకేసిన డివైడర్ లను రోడ్డు మధ్యలో అమర్చితే ఆ ప్రాణం పోయేది కాదని, ప్రమాదాన్ని చూసిన ప్రజలు చర్చించుకోవడం అధికారుల నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది. 3 లక్షల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి తీసుకొచ్చిన డివైడర్ బిల్లలను అమర్చడంలో నిర్లక్ష్యం ఎందుకని డివిజన్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే లు రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తి తన ప్రాణాలను కోల్పోతే గాని డివైడర్ బిల్లులను అమర్చరా?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా మూడు మీటర్ల వెడల్పుతో తాత్కాలిక పనులు చేసి, రోడ్డు మధ్యలో ఎర్రగట్టు గుట్ట క్రాస్ అరకు తెచ్చి ఉంచిన డివైడర్ బిల్లులను మరో ప్రాణం పోక ముందే పనులు చేపట్టాలని 66వ డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల మోసపూరిత మాటలకు తలగకుండా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని, అప్పుడే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న దానికి అర్థం చేకూరు తుందని తద్వారా ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని గుర్తు చేశారు.

# అందరి నోట గణపతి ఎక్కడ..?

ఐదు దశాబ్దాల విప్లవ రాజకీయ ప్రస్థానం

బస్తర్ వేదికగా ఎన్నో పోరాటాలు, వ్యూహాలు

కొన్ని ఏళ్ళుగా నిశ్శబ్దం నీడన మోన పోరాటం..

అజ్ఞాతం అంచుల నుండి హద్దులు దాటేశాడా..

సొంత వారికి తెలియని చీకటి రహస్యమా..

ఎన్‌కౌంటర్లు, లొంగుబాటులతో పలుచపడ్డా కీకారణ్యం

ఇప్పుడు అందరి చూపు దాగివున్న ఆ ఒంటరి వైపు

మిలియన్ల ప్రశ్న 75ఏళ్ళ కురువృద్ధుడు ఏమైనట్టు

**వరంగల్ సిటి ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** పెన్ను చేత పట్టి పాఠాలు బోధించే పంతులు. పెన్ను తో కాదు ఈ సమాజాన్ని మార్చేది గన్ను తోనే సాధ్యం మంటూ సుధీర్ఘ కాలం పాటు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎన్నో ఒడిదుడుకుల నడుమ తన పోరాటం కొనసాస్తున్న వ్యక్తి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి. కొండపల్లి సీతారామయ్య, నల్ల ఆదిరెడ్డి ఆశాయాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు సిద్దాంత భావజాలాన్ని అందిపుచ్చుకుని పోరాటాలు వైపు వెళ్ళి ఏనాడూ మళ్ళి వెను తిరిగని పంతంతో తనకంటూ ఒక స్థిరత్వాన్ని స్థాపించికున్నాడు. ఆ నాటి పంతులు నుండి కమ్యూనిస్టు భావజాలం తో కూడిన ప్రభుత్వ స్థాపన కోసం దక్షిణ ప్రాంతం వైపు, నల్లమల, బస్తర్ వరకు కొత్త తరం అన్వేషణ నిరంతరం ఆజ్యం పోస్తూ నక్సలైట్ ఉనికి చాటుతూ తన కంటు ఓ ముద్ర వేశాడు. తదుపరి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(పిపుల్స్ వార్), మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(నక్సల్బరి) కలయికతో మావోయిస్టు పార్టీ గా రూపాంతరం చెందిన తరువాత మావోయిస్టు పార్టీ చిఫ్ గా భాధ్యతలు తీసుకుని పన్నెండు సంవత్సరాల పాటు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న ఒడిదుడుకుల మధ్య కొంత మేరకు ముందుకు నడిపించాడు. ఇలా ఐదు దశాబ్దాలుగా ప్రజల తో మమేకమోతు తన ముందు తరాలకు బలమైన సిద్ధాంతాలను నూరి పోస్తూ బస్తర్ ప్రాంతాలను విప్లవ రాజకీయ ప్రస్థాన స్థావరంగా ఏర్పరుచుకున్నారు. బస్తర్ లో అనువనువు తెలిసిన యుద్ధ తాంత్రిక పోరాటాలు, గెరిల్లా పటీమ వ్యూహాల తో ఎన్నో జయాలు, అపజయాలు, ఆటాంకాల నుండి, ఎదురు కాల్పుల నుండి బయట పడిన వ్యక్తి మావోయిస్టు చీఫ్ గణపతి. 2006 లో దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ మావోయిస్టు పార్టీ అనేది భారతదేశానికి అతిపెద్ద అంతర్గత భద్రత సవాల్ గా పేర్కొన్నాడు. ఆ తదుపరి 2009 లో కేంద్ర ప్రభుత్వం నిషేధిత పార్టీ(ఉగ్రవాద సంస్థ)గా ప్రకటించారు. భారతదేశంలో అంతటి ప్రభావం చూపిన మావోయిస్టు పార్టీ నేడు అమిత్ షా ప్రకటన తో నిర్వీర్యం దిశగా అడుగులు వేసింది. వందాలది మంది ఎనుకౌంటర్లు, వేలాది లొంగుబాటులతో కీకారణ్యం పలుచపడి మావోయిస్టు పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుక పోయింది. కాని దేశ, వివిధ రాష్ట్ర ప్రజల నోట ఒక్కటే ప్రశ్న, 75ఏళ్ళ కురువృద్ధుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఎక్కడా.. ఏమైనట్టు..? అంటూ టివి లు, పేపర్లు, సోషల్ మీడియా లో వినబడుతున్న మాట.

### గణపతి ప్రస్థానం

తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా సారంగా పూర్ గ్రామంలో జననం. డిగ్రి పట్టా పోంది. కరీంనగర్ జిల్లా లో ఉపాధ్యాయులు గా పాఠ్య బోధన చేశారు. తర్వాతి కాలం లో ఉన్నత చదువుల కోసం వరంగల్ చేరుకున్నారు. రాడికల్ విద్యార్థి సంఘానికి ఆకర్షితులై నల్ల ఆదిరెడ్డి, కొండపల్లి సీతారామయ్య తో పరిచయాలు పెంచుకుని పూర్తి గా పని చేయడం మొదలు పెట్టాడు. తన కంటు పాత్ర పోషిస్తూ పిపుల్స్ వార్ పార్టీ లో చురుకుగా కార్యక్రమాలు చేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. పార్టీ దెబ్బ తింటున్న ప్రతి సారి ఏదోవిధంగా ముందుకు నడపసాగాడని వినికిడి. 2004 లో అన్ని నిషేధిత పార్టీ కలయికతో మావోయిస్టు పార్టీ గా రూపాంతరం చెందడంతో దానికి నిషేధిత మావోయిస్టు పార్టీ కి ప్రధాన కార్యదర్శి గా భాధ్యతలు తీసుకున్నారు. బస్తర్ ప్రాంతాన్ని రెడ్ కార్పెట్ గా ఏర్పాటు చేసుకున్నారు. గణపతి భాధ్యతలు ఉన్నప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వం 2009 లో నిషేధిత పార్టీ గా ప్రకటించారు. పార్టి కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేస్తున్నపుడు ఒక్కటి లేదా రెండు ఇంటర్వ్యూ కు వచ్చినట్టు ఆనావాళ్ళు తప్ప ఏనాడు కూడా మీడియా ముందుకు వచ్చిన సందర్భాలు లేవు. 2018 లో పార్టీ ప్రధాన కార్యదర్శి భాద్యతలు తప్పు కున్నారు. ఆ తర్వాత అనాటి నుండి నేటి వరకు అతని ఆచూకీ తెలిసి రాలేదు.

### ఆచూకీ తెలియనట్టేనా..?

భారతదేశంలో నిషేధిత పార్టీ గా కొనసాగుతున్న మావోయిస్టు పార్టీ నేడు తుది దశకు చేరుకుంది. కేంద్ర హోం మంత్రి ప్రకటన తో నిషేధిత పార్టీ నుంచి వేలాది మంది మావోయిస్టు ల లొంగుబాటులు జరుగాయి. వందలాది మావోయిస్టులు చనిపోయిన సంఘటనలు జరిగాయి. కొందరు సమాజానికి ఉపయోగపడే విధంగా మావోయిస్టుల సిద్దాంతాలు మార్పు చెందలేదని, దాని కారణంగా పూర్తిగా నిర్వీర్యం చెందుతుందని లొంగిపోయిన కేంద్ర, రాష్ట్ర సభ్యులు తెలిపిన విషయం. కాగా కొంత మంది ప్రాణాలు పోగొట్టుకున్న వారి లో దేశ ప్రధాన కార్యదర్శి బసవరాజు నుండి సభ్యుల వరకు ఉన్నారు. ఈ నేపథ్యంలో లొంగిపోయిన మావోలు సైతం గణపతి ఎక్కడా ఉన్నాడో తెలియది అని తెల్చారు. మావోయిస్టు పార్టీ భాద్యతల నుండి తప్పుకున్న తరువాత సొంత వారికి కూడా తెలియని చీకటి రహస్య నడుమా అడవి నండి హద్దులు దాటి తలదాచుకున్నాడా అనే అనుమానం లేకపోలేదు..! అలాంటిది సోషల్ మీడియా లో, పేపర్ లలో, టివిలో వస్తున్నాట్టుగా నెపాల్ లో తలదాచుకున్నాడు అనే మాట వాస్తవమైనా అందరి చూపు ఒంటరిగా మిగిలిన గణపతి వైపే చూస్తున్నాయి.. మిలియన్ల కొద్ది ప్రశ్నలు దాదాపు 75 ఏళ్ళ కురువృద్ధుడు గణపతి ఏమైనట్టు..? తిరిగి వస్తున్నాట్టేనా..?

## పసిపాప మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి
# -మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్

నెక్కొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



బీసీ నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా ఉండటం, బీసీ మంత్రులు ప్రభుత్వంలో ఉన్నా బీసీ బిడ్డలకు న్యాయం జరగకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు అధికార పార్టీ మౌన సమ్మతి ఇస్తోందని మండిపడ్డారు.నాగర్‌కర్నూల్ మండలం చాకలి ఐలమ్మ గారి సెంటర్ పరిధిలోని కుమ్మెర గ్రామంలో కుమ్మరి మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఈ ఘటన కుల అహంకారానికి పరాకాష్ట అని అన్నారు. దైవ దర్శనానికి వెళ్లిన చంద్రకళ కుటుంబాన్ని తక్కువ కులం వారు అంటూ గుడిలోకి రానివ్వకుండా అడ్డుకోవడం, నోటికొచ్చినట్లు దుర్భాషలాడటం దొరల పాలన కొనసాగుతుందనే దానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రకళ జగ్గయ్య దంపతులపై కుల ఉన్మాదంతో దాడి చేసి, వెంట్రుకలు పట్టుకుని ఈడ్చి, జాతరకు వచ్చిన జనాలపైకి విసిరి కొట్టడం అత్యంత అమానుషమని తెలిపారు. విషయం ఏమిటని అడిగిన వారి చిన్న కుమారుడు గణేష్‌పై కూడా అధికార పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ సహా నలుగురు కలిసి పాశవికంగా దాడి చేశారని ఆరోపించారు. పసిపాపను చూసైనా వదిలేయాలని తల్లిదండ్రులు కాళ్ల మీద పడి వేడుకున్నా, కనికరం లేకుండా రెండు నెలల చిన్నారిని కాలితో తన్ని చంపడం కుల రాక్షసత్వానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ఈ పసిపాప మృతికి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా బాధ్యత వహించాలని, ఇది ప్రభుత్వ హత్యతో సమానమని గటిక అజయ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు.నిందితులను గుర్తించినప్పటికీ ఇప్పటికీ అరెస్టులు జరగకపోవడం వెనుక రాజకీయ అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దోషులను కాపాడే ప్రయత్నం కొనసాగితే బీసీ, బహుజన సమాజం మౌనంగా ఉండదని హెచ్చరించారు. ఎంతటి వారైనా సరే దోషులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బహుజనులపై దాడులు, దౌర్జన్యాలు కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## 28న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు



జనగామ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఈనెల 28 శనివారం నాడు జనగామ జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సేవాలాల్ ఉత్సవ కమిటీ తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, అధ్యక్షులు అజ్మీర స్వామి నాయక్ మరియు ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 28వ తేదీ శనివారం ఉదయం 8:30గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలకు జనగామ నియోజకవర్గంతోపాటు స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల నుంచి బంజారా సోదరులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

**- సర్పంచులకు సన్మాన కార్యక్రమం..:**

జిల్లాలోని అన్నిమండలాల నుండి విచ్చేసే బంజారా సర్పంచులను, తండా, గ్రామపంచాయతీ ప్రతినిధులను ఈవేదికపై ఘనంగా సన్మానించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భానోత్ బిక్షపతినాయక్, ఎల్‌జేఏసీ జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్‌నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకులు భూక్య జుమ్లాల్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొని, తండాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

నల్లబెల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



పేదవారి సొంత ఇంటి కలలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దీంతో ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి నుండి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మేయర్గు నవ్య సతీష్ దంపతులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతిరెడ్డి నూతన గృహాన్ని ప్రారంభిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట తప్పని మనుమతిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు త్వరత గతిన ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని స్వంత ఇంటి కలలను నిజం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిద్ద సంతోష్ పొదిళ్ల వసంత. భూక్య బాహుసింగ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లా మునీందర్. జెట్టి రామ్మూర్తి.పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్.కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, ఉప సర్పంచ్ మహమ్మద్ తహరా యాకూబ్. నాయకులు ప్రతాప్ సింగ్ ముహూర్తాల మనోహర్ మెరుగు శ్రీను స్థానిక కార్యకర్తలు చీర నరేష్ మెరుగు మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మెపా పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన తాళ్ల సుగుణ ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బుధవారం మృతురాలి ప్రార్థివ దేహానికి మోపా ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుమారుడు రవీందర్‌కు మనోధైర్యం కల్పించారు. మోపా ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందన్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, డివిజన్ గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, దిండి అశోక్, ఈర్ల నరేష్, సోడ సమ్మయ్య, పాండవుల వెంకటేశ్వర్లు, రఘు, మహేష్, రామకృష్ణ, ఈర్ల రమేష్, ఈర్ల సారయ్య, కొమ్మాలు, రాజేష్, సుభాష్, శ్రీను, రాఘవులు, రాజు, సురేష్, కిషోర్ వీరన్నలు పాల్గొన్నారు. కాగా మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో దండు మల్లమ్మ మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని కుమారులు దండు బిక్షపతి, దండు శంకర్‌లను మోపా వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో శ్రీనివాస్, రాజేందర్, అఖిల్, ఉపేందర్, అశోక్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆలీంపూర్ గ్రామప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్ గ్రామప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గత కొన్నేళ్లుగా మరమ్మతుకు గురై నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ వాటర్‌ప్లాంట్ బుధవారం నూతన సర్పంచ్ పాకాల నాగలక్ష్మీచొరవతో పునరుద్ధరణ పనులు చేపట్టారు.

గ్రామంలో త్రాగునీటి ఎద్దడిని గమనించిన సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించి, మొరాయించిన మోటార్‌కు మరమ్మతులు చేయించారు. అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తీర్చారు. ఏళ్ల తరబడి మూలన పడ్డ వాటర్ ప్లాంటును బాగు చేయించి తమకు నీటిసౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయడంపై హర్షం వ్యక్తమవుతోంది.

# నేరాలు-దారుణాలు



## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



నర్సంపేటకు చెందిన దారంగుల మమత అనే గర్భిణీ స్త్రీ 108 అంబులెన్స్‌లు ప్రసవం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మమత డెలవరి కోసం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఇక్కడ డెలవరి అయ్యే అవకాశం లేనందున వైద్యులు సీకేఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు. దీంతో 108 అంబులెన్స్‌లు తరళిస్తుండగా గీసుగొండ మండలం కోటగండి ప్రాంతానికి చేరుకోవడంతోనే అక్కడ మగబిడ్డకు జన్మనించ్చింది. అంబులెన్స్ సిబ్బంది అనిల్‌కుమార్, ప్రేమ్‌సాగర్‌లో ఆమెను హన్మకొండలోని సీకేఎం ఆసుపత్రిలో చేర్పించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన హంస రాజమ్మ అనే వృద్దురాలు మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, భూక్య సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిచేరు రాజేందర్‌లు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కక్కెర్ల శ్రీను, లావుడ్య వెంకన్న, బోనగిరి సారయ్య, మాలోతు బాలాజీ, బాదావత్ బాలు, పుల్లారెడ్డి, వనపర్తి చేరాలు, వార్డు సభ్యుడు బాదావత్ సురేష్,శివ, కయూజ్, అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, ప్రభాతవార్త

అగ్రవర్ణ కుల దుర అహంకారంతో రెండు నెలల పసికందు చావుకు కారణమైన నిందితులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య డిమాండ్ చేశారు. క తాసిల్దార్ కార్యాలయంలో నిందితులను కఠినంగా శిక్షించాలని వివిధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో జరుగుతున్న జాతరలో దర్శనం కోసం వెళ్లిన తల్లి కూతుళ్లను కుల దురాహంకారంతో అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు సభ్య సమాజం సిగ్గుపడే విధంగా దూషిస్తూ రెండు నెలల పసికం దునని చూడకుండా బయటికి విసిరేసి ఆ పసికందు మరణానికి కారణమైన నిందితులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.


**IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S No. 289 Of 2025**

Between:
**STATE BANK OF INDIA,**
Gandhinagar Branch, Hyderabad.
Rep. by its Branch Manager.
**...PLAINTIFF**

And

**Neralapally Venkateswarlu**

To
**Neralapally Venkateshwarlu** S/o. N. Kistaiah, Aged about 56 years, Occ: Junior Assistant (Emp I'd: 2106515) Government of Telangana Education Department, R/o. 16-5-196, Perukawada, Near ACM College, Warangal, Telangana - 506002. Ph No: 9553920114, 9347670384.
C/o. Head Master, Z.P.H.S, Nekkonda, Nekkonda Mandal, Warangal Dist, TS- 506002.
**...DEFENDANT**

Whereas SBI, Gandhinagar Branch, the plaintiff has instituted a suit against you for recovery of money, in the above-mentioned court at Hyderabad. The suit is posted on 18.03.2026.

You are hereby informed to appear either in person or by pleader before the Hon'ble V Senior Civil Judge, City Civil Court at Hyderabad on **18th March, 2026 at 10.30 AM,** failure to appear in the court the matter will be decided Ex-parte.

// By order of the court //

**M/s AJGAL RAVI BABU (TS1008/90)**
**K. Prabhu Kumar,**
**ADVOCATES**
No. 1-8-702/35A, 601, 6th Floor, Windsor Plaza, Near Shankarmutt Nallakunta, Hyderabad - 500044




# చిన్న కాళేశ్వరం కాలువ సర్వేను అడ్డుకున్న బయ్యారం రైతులు

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రతిపాదిత చిన్న కాళేశ్వరం కాలువ నిర్మాణం పనుల కోసం అధికారులు చేపట్టిన సర్వే ఉద్రిక్తతకు దారితీసింది. కాలువ నిర్మాణానికి సంబంధించిన సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను గ్రామస్తులు, రైతులు అడ్డుకుని తమ ఆందోళనలు వ్యక్తం చేశారు.

**రైతుల ఆవేదన...**

**వ్యవసాయ భూములు కోల్పోతే బతుకు రోడ్డున పడుతుంది...**

రైతులు మాట్లాడుతూ..తమకు ఉన్నది కొద్దిపాటి వ్యవసాయ భూమి మాత్రమేనని, అదే కుటుంబాల జీవనాధారమని తెలిపారు. ఆ భూముల మీదుగా కాలువ నిర్మాణం చేపడితే సాగు పూర్తిగా దెబ్బతింటుందని, తమ బతుకులు



రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగు చేస్తున్న సారవంతమైన భూములను కోల్పోతే తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

**అధికారులపై ఆరోపణలు...**

సమాచారం లేకుండా సర్వేలు నిర్వహణ సరికాదు. కాలువ నిర్మాణానికి ముందు రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడం లేదని, సరైన సమాచారం ఇవ్వకుండా సర్వేలు నిర్వహించడం సరికాదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. భూముల స్వాధీనం, పరిహారం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు సర్వే పనులు కొనసాగించనివ్వమని హెచ్చరించారు.

**సర్వే పనులు నిలిచిపోయాయి..**

అధికారుల హామీ రైతుల నిరసనతో సర్వే పనులు నిలిచిపోయాయి. అనంతరం అధికారులు గ్రామస్తులతో మాట్లాడి..విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సమస్యపై ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాటారంలో సర్కారు భూమికి 'కబ్జా' సెగ

### 128 సర్వే నెంబర్‌లో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు..!

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములపై కబ్జాదారులు కన్నేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ అవసరాలకు సెంటు భూమి దొరకడమే గగనమవుతున్న తరుణంలో, విలువైన ప్రభుత్వ స్థలాలను కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమిస్తున్నారు. తాజాగా కాటారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 128లో అక్రమ నిర్మాణాలు వెలుస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది.

**అనుమతులు లేవు.. నిర్మాణం ఆగదు..!**

స్థానిక నివాసి రామిళ్ళ రాజబాపు తెలిపిన వివరాల ప్రకారం.. 128 సర్వే నెంబర్‌కు చెందిన ప్రభుత్వ స్థలంలో ఓ వ్యక్తి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా గృహ నిర్మాణం చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణాన్ని అడ్డుకోవాలని, ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని బాధితుడు అధికారులను కోరుతున్నారు.

**గతంలో కూల్చివేతలు.. ఇప్పుడు మళ్ళీ అదే తీరు..!**

గతంలోనూ ఇదే 128 సర్వే నెంబర్‌లో అక్రమంగా నిర్మించిన పలు కట్టడాలను రెవిన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో కూల్చివేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో కఠిన చర్యలు తీసుకున్న అధికారులు, ఇప్పుడు మళ్ళీ అదే సర్వే నెంబర్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి..**

మండల కేంద్రంలో భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి లేదా ప్రజా అవసరాలకు భూమి కొరత ఉన్న నేపథ్యంలో, ఇలాంటి ఆక్రమణలను ఉపేక్షి ంచకూడదని రాజబాపు విన్నవించారు. వెంటనే స్పందించి ఆక్రమ కట్టడాలను నిలిపివేసి, సదరు స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం పరిరక్షి ంచాలని ఆయన కోరారు.

## మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఇందారపు సిద్దు

మల్హర్ రావు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన యూత్ లీడర్ ఇందారపు సిద్దు బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఇందారపు శివకుమార్, వార్డు సభ్యులు ఇందారపు సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## 2వ తరగతి విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్అసెస్‌మెంట్ ప్రారంభం

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో రెండవ తరగతి విద్యార్థులకు పునాది అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం (ఎఫ్ ఎల్ ఎన్) పై మదింపు ప్రక్రియ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ అసెస్‌మెంట్ బుధవారం నుంచి 27 వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది.

**ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల ద్వారా పరీక్షలు..**

జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందిన ముందస్తు సమాచారం ప్రకారం, ఎంపిక చేసిన పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేస్తున్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన డీఈడీ మరియు డిగ్రీ విద్యార్థులను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా నియమించారు. వీరు తెలుగు, గణితం మరియు ఆంగ్ల పాఠ్యాంశాలలో విద్యార్థుల ప్రతిభను వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు.

**పరిశీలించిన అబ్జర్వర్ శ్రావ్య..**

నేడు జరిగిన అసెస్‌మెంట్ ప్రక్రియను అబ్జర్వర్ శ్రావ్య పర్యవేక్షి ంచారు. ఆమె రెండవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఉన్న కనీస భాషా పరిజ్ఞానాన్ని మరియు గణిత నైపుణ్యాలను స్వయంగా పరీక్షి ంచారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు రికార్డు చేస్తున్న డేటా పారదర్శకంగా ఉండేలా ఆమె తగిన సూచనలు చేశారు.

**అసెస్‌మెంట్ ముఖ్య ఉద్దేశ్యం...**

ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో చదవడం, రాయడం మరియు ప్రాథమిక అంకె గణితంపై పట్టు సాధించేలా చూడటమే ఈ ఎఫ్ఎల్ఎన్ మిషన్ యొక్క ప్రధాన లక్ష్యం. జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయనే అంశంపై ఈ సర్వే ద్వారా స్పష్టత రానుంది. మిగిలిన రెండు రోజుల పాటు ఈ మదింపు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

## ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

మల్హర్ రావు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కొనసాగాయి. ఈ సందర్భంగా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ కరుణాకర్ మాట్లాడుతూ మొదటిరోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులు జనరల్ లో 109 విద్యార్థులకు గాను 105 మంది విద్యార్థులు హాజరయ్యారు నలుగురు విద్యార్థులు గైరాజరయ్యారు అలాగే ఒకేషనల్ కోర్సుల్లో 15 మంది విద్యార్థులకు గాను 13 మంది విద్యార్థులు హాజరయ్యారని ఇద్దరు విద్యార్థులు గైరాజరయ్యారు అని తెలిపారు. ఈ పరీక్షలు పూర్తిస్థాయి సీసీ కెమెరాల నిఘాలో జరుగుతున్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశారు.

## వివేకానందలో వైభవంగా ప్రారంభమైన వార్షిక క్రీడోత్సవాలు

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో వార్షిక క్రీడా సంబరాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. బుధవారం జరిగిన ఈ వేడుకలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడోత్సవాల ప్రారంభ సూచికగా కాటారం సర్పంచ్ పంతకాని సదవలి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సంయుక్తంగా క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు.

**ఘనంగా ఒలింపిక్ జెండా ఆవిష్కరణ...**

ర్యాలీ పాఠశాల మైదానానికి చేరుకున్న తర్వాత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ చీమల సందీప్ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ వలుస వందన, ఒలింపిక్ జెండాను ఆవిష్కరించి క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**క్రీడలతోనే మానసిక వికాసం...**

ఈ సందర్భంగా సర్పంచ్ పంతకాని సదవలి మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితంలో కీలకమని, ఇవి ఐక్యమత్యాన్ని పెంపొందించడమే కాకుండా గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని కలిగిస్తాయని తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యానికి క్రీడలు దోహదపడతాయని ఆయన కొనియాడారు.

**పాల్గొన్న ప్రముఖులు...**

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ గోర్లా బానయ్య, ఓబీసీ అధ్యక్షులు కొట్టె ప్రభాకర్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, రమేష్ రెడ్డి, మంత్రి సునీత, జాడి రాజేశ్, వార్డు సభ్యులు రామిళ్ళ కిరణ్, చీమల రాజు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



## ఘనంగా కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు



**చిల్పూర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలకేంద్రంలోని బుగులు వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలను మూడవరోజు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ద్రావిడవేద ప్రభంద పారాయణము, పరమపదోత్సవం, బ్రహ్మోత్సవము ప్రారంభం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యా హవాచనము, ఋత్విక్కరణము, దీక్షావస్త్రధారణ, కంకణధారణ, మత్సంగ్రహణం అంకురార్పణము కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ శాశ్వతదాత సంగోజు శంకరలక్ష్మి మోహన వారి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలను గత 45సంవత్సరాల నుండి సమర్పించి బ్రహ్మోత్సవాలల్లో పాల్గొనడం జరగుతుందని తెలిపారు. ఈనెల28న జరిగే స్వామివారి కళ్యాణము మహోత్సవం సందర్భంగా ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మిప్రసన్న, ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది మల్లికార్జున్, లక్ష్మి, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**బచ్చన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్‌వద్ద గల బిషప్ తుమ్మబాల హైస్కూల్లో యూకేజీ, పదవ తరగతి విద్యార్థులకు బుధవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు, నాటికలు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రెవరెండ్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ద వరంగల్ డయాసిస్, ఫాదర్ ఆర్.ఇన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.వై బాలరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రజకులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**నర్మెట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని నర్మెట రజకసంఘం నాయకులు ప్రజ్ఞాపురం కనకయ్య, నరసింహులు, యాదగిరి, డిమాండ్ చేశారు. బుధవారం వారు నర్మెట మండలకేంద్రంలోని రజకులపై దాడిపట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మెర జాతరకు వచ్చిన రజకులపై అగ్రవర్ణాల నాయకులు కులదురంకాహారంతో దాడిచేసి ఓ చిన్నారిపాప మృతికి కారణమయ్యారన్నారు. వారిని వెంటనే అరెస్టుచేసి కఠినశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శ్రీధర్, శ్రీనివాస్, సంపత్, సత్యనారాయణ, నరసింహులు, భాస్కర్, ప్రశాంత్, చిరంజీవి, మల్లేష్ కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని వెల్ది ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ టీఓ రాసమల్ల అవంతిక బాధ్యతలు నిర్వహించారు. మిగతా విదార్థులు ఉపాధ్యాయులుగా చక్కగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎ.వెంకటరమణ మాట్లాడుతూ చక్కగా చదువుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రమాదేవి, ఇ.నారద, టి. సారయ్య పాల్గొన్నారు.

## మహిళా భవన నిర్మాణాల శంకుస్థాపన



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

మహిళా భవన నిర్మాణాలకు సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు శంకుస్థాపన నిర్వహించారు. బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వాపూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు ఆధ్వర్యంలో మహిళ భావన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ తాడెం నరేందర్, వార్డు సభ్యులు మహిళ సంఘాల సభ్యులు, వివోఎలు, ఏజెంట్లు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల సందర్శించిన అమెరికన్ ఇండియా ఫౌండేషన్



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కేజీబీవీ పాఠశాల బాలికలకోసం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేర్‌అవుట్ రోల్ మోడల్ ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోల్ మోడల్‌గా సైకాలజిస్ట్ డా.లిఖిత హాజరై 10వ తరగతి విద్యార్థినులకు కెరీర్ మార్గదర్శక సదస్సు నిర్వహించారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పరీక్షల ఒత్తిడి, భయం వంటి సమస్యలను ఎలా అధిగమించాలో వివరించారు. కేజీబీవీ విద్యార్థినులు తాము రూపొందించిన ఏఐ అండ్ ఎంఎల్ ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ, భవిష్యత్ వృత్తి జీవితంలో డిజిటల్ లెర్నింగ్ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా డిజిటల్ లెర్నింగ్, క్రీడలు ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్ట్ బృందం మెమెంటోలు, పతకాలు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గట్టు రమేష్, స్టెమ్ ఇన్‌స్ట్రక్టర్లు స్వాతి, లింగయ్య, సంబంధిత ఎస్ఓ హేమలత, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

**హన్మకొండ టౌన్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త,**

గురువారం 26 02 2026 న టిజిఎస్ ఆర్టిసి వరంగల్ 1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల తదితర రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పవలసిందిగా డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో కోరారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యం

**హన్మకొండ టౌన్ :ఫిబ్రవరి 25, ప్రభాతవార్త,**



ఎన్నికల వరకే రాజకీయాలు అని, అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్ మరియు 6వ డివిజన్‌లలో సుమారు రూ.2.30 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గారు పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా గమనించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే నైం నగర్ ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న కాలనీల నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, డ్రైనేజీ నిల్వలు తరచుగా ఏర్పడకుండా సమయానుకూలంగా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు మెరుగుపడితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి అని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ స్వాతి, చెన్నం మధు, మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు, డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్, శివాజీ నాయకులు బొమ్మతి విక్రమ్, సుగుణకర్ రెడ్డి, బాలు, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశ్విన్ అధికారులు ఈఈ రవి కుమార్, డి ఈ సారంగం, ఏ ఈ హరి కుమార్ కాలనీ వాసులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## సెంటెన్స్ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**ఐనవోలు,ప్రభాతవా ర్త**




మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో గల సెంటెన్స్ హై స్కూల్లో బుధవారం వార్షి కోత్సవ,గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా మండల విద్యా ధికారి పులి ఆనందం హాజరై మాట్లాడారు.విద్యతో పాటు నైతిక విలువలు,వినయ విధే యతలు కలిగి ఉండాలని వి ద్యార్థులకు సూచించారు. నిరంతర శ్రమ,నిబద్ధత,క్రమ శిక్షణ కలిగి ఉన్నప్పుడే జీవి తంలో ఉన్నత స్థాయికి చేరు కుంటారని సూచించారు. విద్యా వల్లనే ఈ స్థాయి లో ఉన్నానని,విద్యతో ఏదైనా సాధించవచ్చునన్నారు. విద్యార్థుల నృత్యాల నడుమ ఎంతో ఉత్సాహభరితంగా కా ర్యక్రమం సాగింది.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆక ట్టుకున్నాయి.ప్రీ ప్రైమరీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు గ్రాడ్యుయేషన్ సర్టిఫికె ట్స్,గోల్డ్ మెడల్స్ ను సిస్టర్ ప్రొఫెసర్ మార్గరెట్ మేరీ తో కలిసి ప్రిన్సిపాల్ లింగారెడ్డి స్రవంతి ప్రధానం చేశారు.ఈ వేడుకలకు విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొని పిల్లల నృత్యా లు తిలకించి తమ ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నృత్యలు శిక్షణ ఇచ్చిన టీచర్లు ను ప్రిన్సిపాల్ అభినందించా రు.ఈ కార్యక్రమంలో సిస్టర్, ప్రొఫె సర్ మార్గరెట్ మేరీ, ప్రిన్సిపల్ సిస్టర్ లింగారెడ్డి స్రవంతి,సర్పంచ్ స్లీవ మ్మ,ఫా దర్ ప్రకాష్,సిస్టర్ హేమ, సిస్టర్ విజ య,సిస్టర్ సు భాషి ని,టీ చర్లు ఫాతిమా,రమ్య, జయ భారతి,ఎండి మున్ని,జయం తి,దీపిక,విజయ,విమల,స్వప్న,రాధిక,అలిస్మా,సమత,సరళ, సిందూజ, సునీత,రమే ష్,ప్రవీణ్,పి ఈటి కంజర్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# బంజారాల అభ్యున్నతికి ప్రభుత్వం అండ

## సేవాలాల్ మహారాజ్ ఆశయాలు ఆచరణలోకి తేవాలి

**: సీతక్క**



**.ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** బంజారా కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. అన్ని రంగాల్లో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలని, సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మగుడి సమీపంలో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ బంజారాల కోసం భవన నిర్మాణానికి ప్రత్యేక స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో బంజారాల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని చెప్పారు. జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం అభినంద నీయమన్నారు. సమావేశానికి ముందు మంత్రి బంజారా భాషలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారానే ఏ జాతి అయినా అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. చదువు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, అభివృద్ధి చెందిన వారు ఇతరుల ఉన్నతికి తోడ్పడాలని సూచించారు. గిరిజన అధికారులంతా సామాజిక అభివృద్ధికి చొరవ తీసుకోవాలని, సేవాలాల్ మహారాజ్ ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని పిలుపునిచ్చారు. ముందుగా బంజారా కుల పెద్ద పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆలయ నిర్మాణం కోసం స్థలాలు కేటాయించి నందుకు రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సీతక్కకు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పూజారులు, అధికారులు, బంజారా కులస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి

మంగపేట ఫిబ్రవరి25, ప్రభాతవార్త.



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, బుధవారం మంగపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న అన్న వీరయ్య కుమారుడు రామకృష్ణ, సంధ్య ల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వధించిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ కార్యక్రమం లో. జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు లక్కీ వెంకన్న,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ మైపతి రచన, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ, గద్దల సాయిబాబా, మండల సీనియర్ నాయకులు... పైయ్యావుల బాబురావు,కొమరం సారయ్య, బోనుగు హనుమంతరావు, బసరికాని నాగార్జున, బోనుగు సతీష్,వీర్ల రఘునాథ్ శ్రీను,యాదగిరి, మరియు తదితరులు పాల్గొన్నారు...

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం ఫిబ్రవరి 25:**

నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన మండల కమిటీని బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ , ప్రధాన కార్యదర్శి మల్యాల రామచందర్ ముఖ్య అతిధులుగా హాజరై ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షులుగా దడిగల రాము, ఉపాధ్యక్షులుగా దడిగల రాజారాం, ప్రధాన కార్యదర్శిగా దడిగల మహేందర్, కోశాధికారిగా శ్రీరాముల చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శిగా దడిగల రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా దడిగల సమ్మయ్య, దడిగల



నారాయణ, దడిగల సత్యం, కమిటీ సభ్యులుగా రవి రమేష్ లక్ష్మణ్ తిరుపతి మల్లికార్జున్, రాకేష్ లను ఎన్నుకున్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం.... సృష్టిని కాపాడదాం

బేటి బచావో బేటి పడావో పై పీఏపల్లి సెక్టార్లలో అవగాహన సదస్సు

**పెద్ద అడిశర్లపల్లి, 25 పిబ్రవరి ప్రభాతవార్త:**

సమాజంలోని ఆడపిల్లలను, మహిళలను సంరక్షణ చేయాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ శిశు సంక్షేమ అధికారి ఖాదీజా బేగం, సూపర్వైజర్ బి.రజిత అన్నారు, బుధవారం నాడు మండల కేంద్రంలో ని కస్తూరిబా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ శిశు సంక్షేమ అధికారి ఖాదీజా బేగం మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కొరకు ఉన్న చట్టాలు హక్కులపై వారికి అవగాహన కల్పించారు, మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడడంతో పాటు సమాజంలో ముందంజులో ఉండాలని అన్నారు, గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం వలన వచ్చే అనర్థాల గురించి తెలియజేయాలని ఆమె తెలిపారు, యుక్త వయసు వచ్చిన తర్వాతనే బాలికలకు పెళ్లిళ్లు చేయాలన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆమె సూచించారు,అమ్మాయిలు అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామంలోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ శిశు సంక్షేమ అధికారి ఖాదీజా బేగం, కస్తూరిబా ఆశ్రమం పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, విజయభాస్కర్, శాంతి సూపర్వైజర్ రజిత, అంగన్వాడీ టీచర్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,



# ములుగు వార్త

## కలెక్టరేట్ పనులు వేగవంతం చేయాలి

మంత్రి సీతక్క.

నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల వద్ద నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. అధికారులకు, ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతితో కలిసి మంత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, నిర్దేశిత గడువుకంటే ముందుగానే భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులు, గుత్తేదారులు చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేగంగా వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు

**ఎస్ఈ ఏ.ఆనందం**

**172 సర్వీసులు మంజూరు.**

**రైతులకు నిరంతర విద్యుత్ లక్ష్యం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**ములుగు సర్కిల్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు వేగం పెంచినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.ఈ. ఏ. ఆనందం తెలిపారు. రైతులకు నాణ్యమైన, అంత రాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను గరిష్ట స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ నెల నుంచి ఇప్పటివరకు మొత్తం 172 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పంటల కోత కాలం ముగియడంతో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన కొత్త కనెక్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.కొత్త వ్యవసాయ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ మరింత వేగవంతంగా కొనసాగుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర అవసరమైన సామగ్రిని సమృద్ధిగా అందు బాటులో ఉంచినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని, అధికారుల సమన్వయం వల్ల కనెక్షన్ల మంజూరు వేగంగా జరుగుతోందని ఎస్.ఈ. ఆనందం పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటా నాగుర్ల వెంకటేశ్వర్లు

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 25**

రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. బుధవారం ఆత్మకూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రేవూరి జనార్దన్ రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా పరామర్శించారు. అలాగే గూడెప్పాడు గ్రామానికి చెందిన బింగి అనిత కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి వారికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలు, వారి



కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, మండల అధ్యక్షులు ఎండి బాబు మియా, మండల ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజన్న, బింగి వేణు తదితరులు పాల్గొన్నారు.




## రాంపూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**వార్షిక పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు సన్నద్ధం కావాలి**

**కాజీపేట్ ఫిబ్రవరి 25(ప్రభాతవార్త)**

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధమై మంచి ఫలితాలు సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ.శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఏడు, పదో తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన పలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో బోర్డుపైపాఠ్యాంశానికి సంబంధించిన వివరాలను,రాయించారు. ఇంగ్లీషులో రాయడం,చదవడం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల సమీపిస్తున్నాయని, విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబంధించి పూర్తిస్థాయిలో సన్నద్ధత కావాలని అన్నారు. వార్షిక పరీక్షల్లో వంద శాతం



ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులు బాగా చదవాలన్నారు. విద్యార్థులను చదువుల్లో మరింత ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించి కిచెన్ షెడ్డును పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఏం వండుతున్నారని కలెక్టర్ అడిగి,తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు వంట చేశారని అడిగారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిఎల్.వి.గిరిరాజ్ గౌడ్, తహసిల్దార్.రాజు, ఎంఈవో మనోజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షకు హాజరు

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 25**



రాయపర్తి: ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం మొదటి సంవత్సరం విద్యార్థులు సంఖ్య 176 మంది ఉండగా 174 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు ఇద్దరు విద్యార్థులు గైరాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి తెలియజేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 25**

ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కస్తూరిబా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శాయంపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ఆత్మకూరు సెంటర్లో 314మంది విద్యార్థులగాను మొదటి రోజు 8మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు 306 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని అన్నారు. సెంటర్లో11 మంది ఇన్వి లేటర్లు పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరెంట్ సెట్టింగ్స్ స్కడ్ సిబ్బంది పాల్గొన్నారని ఆమె తెలిపారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ధ్యేయం

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 25**

బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం, గుడెప్పాడు , మల్కాపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే



పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ సర్పంచ్లు, పరికి రమేష్ బాబు, ఎలకంటి రవి తదితరులు అందరు పాల్గొన్నారు.

## హనుమకొండ డిపోలో కార్గో పార్సిల్ వస్తువుల వేలం

**ఫిబ్రవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:27 02 2026 శుక్రవారం రోజున వరంగల్ కార్గో పార్సెల్ ఆఫీస్ నందు వినియోగదారులు తీసుకువెళ్లని వస్తువులను హనుమకొండ డిపోలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు వేలం వేయబడుతుందని డిపో మేనేజర్ బి ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అకాల వర్షంతో ఆగమాగం

**నేలకొరిగిన మక్క, మిర్చి రైతు కుటుంబాల కన్నీరు**

**గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

అప్పటికప్పుడే ఒక్కసారిగా విరుచుకుపడ్డ గాలివాన మండలంలోని పలు గ్రామాల్లో భీభత్సం సృష్టించింది. బుధవారం సాయంత్రం ఉన్నఫళంగా ఆకాశం మేఘావృతమై బలమైన గాలులతో వర్షం పడింది. గాలివాన కారణంగా మండలంలోని చిన్నఎల్లాపురం, సీతానాగారం, కొబల్తండా, మర్రిమిట్ల, లైన్తండా, దామరవంచ, చక్రుతండా, బొల్లెపెల్లి తదితర గ్రామాలలో సాగు చేస్తున్న మక్కజొన్న, మిర్చి పంటలు వందల ఎకరాల్లో దెబ్బతిన్నాయి. బలంగా వీచిన గాలుల ధాటికి మక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగిపోగా మిర్చి పంట కూడా నేలవాలింది. గంటపాటు ఈ గాలివాన భీభత్సం కొనసాగగా ఆ తర్వాత దెబ్బతిన్న పంటలను చూసి సంబంధిత రైతు కుటుంబాలు కన్నీటి పర్యంతమయ్యాయి. కష్టపడి సాగు చేసుకుంటున్న పంటలు ఎదుగుదలలో ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా అవి దెబ్బతినడంతో రైతులు విలవిలలాడిపోయారు. ఒక సీతానాగారం గ్రామపంచాయతి పరిధిలోని ఆవాసప్రాంతాల్లో సాగు చేస్తున్న మక్కజొన్న సుమారు 328 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు సర్పంచ్ మంగీలాల్ తెలిపారు. దీని వల్ల 120 మంది దాకా రైతులు నష్టపోయారన్నారు. ఈ విధంగా చూస్తే గాలివాన ప్రభావం ఉన్న గ్రామాల్లో వెయ్యి ఎకరాలకు పైగానే మక్కజొన్న, మిర్చి పంటలు దెబ్బతిని ఉంటాయని అంచనా. అయితే వ్యవసాయశాఖ వారు గాలివాన వల్ల దెబ్బతిన్న పంటల వివరాలు సేకరిస్తే కానీ వాస్తవ నష్టం వెల్లడయ్యే అవకాశం ఉంది. గాలివాన తర్వాత ఆయా గ్రామాల నుండి వ్యవసాయాధికారులకు పంట నష్ట సమాచారం అందజేసినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా గాలివాన కారణంగా పలు చోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడడంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల విద్యుత్లైన్లపై స్థంభాలు స్వల్పంగా ఒరిగినట్లు సమాచారం.



## గూడూరులో నేడు ఎమ్మెల్యే పర్యటన

**గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఈనెల 26న మండలంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఆరోజు ఉదయం 10.30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ, ఆ తర్వాత మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్దిదారులకు ఆర్థికసహాయ చెక్కులను పంపిణీ చేస్తారని, ఆ తర్వాత 11 గంటలకు సమావేశ మందిరంలో మండలంలోని సర్పంచ్లు, పంచాయతి కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

# క్రమశిక్షణే పునాది విద్యే ఆయుధం

## అల్ఫోర్స్ స్కూల్ వార్షికోత్సవం లోఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పిలుపు

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**




మత్తు వదలండి మైదానానికి రండి.. మత్తు వదలండి చదువుతో సత్తా చాటండి అనే నినాదం కేవలం ఒక మాట కాదు, అది రేపటి తరానికి ప్రాణవాయువు కావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆకాంక్షి ంచారు. అల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడిన మాటలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఆలోచింపజేశాయి. సెల్ ఒక ఆధునిక నరకం అని నేటి కాలంలో పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలవుతుండటంపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేస్తూ, సెల్ అంటేనే నరకం అని అభివర్ణిస్తూ, పిల్లలకు మొబైల్ ఇచ్చే సంస్కృతిని తల్లిదండ్రులు మానుకోవాలని సూచించారు. ఇంట్లో టీవీ సీరియళ్ల ప్రభావం వల్ల కూడా సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతోందని ఆయన హెచ్చరించారు. మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను గుర్తు చేస్తూ, చిన్నప్పటి నుండే పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన కోరారు. కేవలం ఫీజులు కట్టడమే కాకుండా, పిల్లలతో సమయం గడపాలని, వారి స్నేహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయుడు కొట్టగానే ఫిర్యాదు చేసే ధోరణి మారాలని, క్రమశిక్షణ కోసం బెత్తం పట్టడంలో తప్పు లేదని ఆయన అభిప్రాయపడ్డారు. తన చిన్నతనంలో ఉపాధ్యాయుడు కొట్టిన సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఆ క్రమశిక్షణే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని ఆయన తెలిపారు. కులం ప్రాతిపదికన హాస్టళ్లు ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష ్యమని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. అంబేద్కర్ సిద్ధాంతాలను నమ్ముతూ, సామాజిక రుగ్మతలను పారద్రోలడానికి విద్యే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. 25 మంది విద్యార్థులు వి.గి వంటి ప్రతిష్టాత్మక సంస్థలకు ఎంపిక కావడం అల్ఫోర్స్ యాజమాన్యం గొప్పతనమని ఎమ్మెల్యే కొనియాడారు. పాఠశాలలను దేవాలయాలుగా భావించి, అంకితభావంతో చదివితేనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పని చేసినప్పుడే విద్యార్థి దశలో మార్పు వచ్చి మంచి సమాజం నిర్మితమవుతుందని ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. అల్ఫోర్స్ సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర విద్యాసంస్థలతో పోటీ పడుతూ తెలంగాణలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, దేశంలోనే అల్ఫోర్స్ ని నెంబర్ వన్ గా నిలబెట్టడమే తమ లక్ష ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్ పర్సన్ నేతవత్ శిభారాణి రాజేందర్, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వివిధ వార్డుల కౌన్సిలర్స్ దేవేందర్, వాణి, ఖమిలి భీమా, ప్రిన్సిపాల్ సింహాద్రి, వేణు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలి

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మున్సిపాలిటీ ఉద్యోగులతో సమీక్షా సమావేశం మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి నిర్వహించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయములో విధులు నిర్వహిస్తున్న రెగ్యూలర్ ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వార్డులో ఉన్న సమస్యలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వార్డుల సమస్యలు మురికి కాలువలు శుభ్రం చేయడం, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం, విధుల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం తోపాటు సమస్యలను త్వరగా పరిష్కరించాలని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. సమావేశం అనంతరం అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్ , వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి , వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, బానోత్ జ్యోతి, గుజ్జ వీరన్న, సునావత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, సిలువేరు కుమారస్వామీ, తిరుపతి వాణి మున్సిపాలిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చదరంగం ఆటతో విద్యార్థుల ఆలోచన శక్తి,మానసిక దృఢత్వం సాధిస్తారు

### చెస్ బోర్డ్స్ పంపిణీ చేసిన చెస్ నెట్వర్క్ గ్లోబల్ సంస్థ

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**



విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచి, వారిని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దడంలో చదరంగం (చెస్) కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ సామాజిక కార్యకర్త ఏ. మోహన్ రావు పేర్కొన్నారు. చెస్ నెట్వర్క్ గ్లోబల్ ఆధ్వర్యంలో, కెనడా నివాసి ఎల్లంకి శశికాంత్ సహకారంతో నిర్వహించిన చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చెస్ నెట్వర్క్ గ్లోబల్ ఫౌండర్ మరియు ఆర్గనైజర్ శ్రీ కొదాటి సుధీర్ (కెనడా) మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ల్యాబర్తీ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ ఎల్లంకి చలపతి రావు జ్ఞాపకార్థం, వారి కుమారుడు ఎల్లంకి శశికాంత్ ఆర్థిక సహకారంతో మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెస్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ. మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ చదరంగం కేవలం ఆట మాత్రమే కాదని, అది సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం నేర్పుతుందని. నేటి తరం విద్యార్థులకు ఇది ఎంతో అవసరం అని తెలిపారు. ప్రభుత్వాలు కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో, ఎన్నారైలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెనడా వాస్తవ్యులు ఫౌండర్ కొదాటి సుధీర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలు సెల్ ఫోన్లు, డిజిటల్ వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను వీటి నుండి మళ్లించి, వారిలో ఆలోచనా శక్తిని, వ్యూహరచన మెలకువలను పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఎంఈఓ శ్రీధర్ సమక్షంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు కలిపి మొత్తం 126 చెస్ బోర్డులు, కాయిన్స్, ట్రైనింగ్ బుక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక బోర్డు చొప్పున అందజేయడం జరిగింది. జడ్పిహెచ్ఎస్ వర్ధన్నపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రిటైర్డ్ ఎంఈఓ గంప అశోక్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మామునూరును మండల కేంద్రంగా చేయాలి

### మండల సాధన సమితి డిమాండ్

**వరంగల్ సిటి ఫిబ్రవరి25 ప్రభాతవార్త**

మామునూరు గ్రామాన్ని మండల కేంద్రంగా చేసిఅభివృద్ధి చేయాలని మండల సాధన సమితి డిమాండ్ చేసింది.గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునూరు గ్రామంలో బుధవారం మండల సాధన సమితి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర విజయ్ అధ్యక్షత వహించి గ్రామ సమస్యలను వివరించారు.ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేయడానికి 1932లో మామునూరు రైతులకుచెందిన 19 వందల ఎకరాల రైతుల భూములను స్వాధీనం చేసుకుంది.ఆనాటి నుండి నేటి వరకు సుమారు 100 ఏళ్ల గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక వెనకబడిపోయిందని ఆయన వివరించారు.ఎన్నో ప్రభుత్వాలు మారిన మామునూరును మాత్రంఅభివృద్ధి చేయడంలో నిరక్ష ్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతు కుటుంబాలన్ని కూలీలుగా మారి వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి అవస్థలు పడుతున్నట్లు చెప్పారు.గ్రామం చుట్టూ ఉన్న రైతుల భూముల్లో ఎయిర్పోర్ట్,పాడి పరిశ్రమ అభివృద్ధి కేంద్రం,స్పెషల్పోలీస్ నాలుగో పటాలం వంటి సంస్థలను ఏర్పాటు చేసి స్థానికులకు ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కూడాకల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు గుర్తించి మామునూరు మండల కేంద్రంగా చేయాలని ఆయన కోరారు.జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ,జిల్లా ప్రభుత్వ అధికారులు అందరికీ త్వరలోనే వినతిపత్రాలు సమర్పించనున్నట్లు ఆయన చెప్పారు. ఈసమావేశంలో గ్రామంలోని కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్తదితర రాజకీయ పార్టీల నాయకులతోపాటు, గ్రామంలోని మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,ప్రజా సంఘాలు, కుల సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు హాజరై మామునూరు మండల కేంద్రంగా చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశంలో లక్ష్మారెడ్డి, కుమారస్వామి,ముత్తారెడ్డి, దేవానందం, సత్యనారాయణ రెడ్డి,తిరుపతి రెడ్డి, యాదగిరి, దేవేందర్ రెడ్డి, రమేష్, ఆర్ట్ కుమార్, కిషన్రెడ్డి,యాకూబ్,రవీందర్, షణ్ముఖ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాష్, అరుణ, జయశంకర్,నూరుద్దీన్, రాణి, జమీరుద్దీన్,ఎ ంకటలక్షి ్మ, మధుసూదన్ రెడ్డి, కోటేశ్వర్,హనుమాన్ రెడ్డి,భాగ్యమ్మ, నాగేందర్, ఎలీషా, రామ్రెడ్డి, అప్పారావు,వేణుమాధవ్, నాగేశ్వరరావు, ప్రభాకర్, బిక్షపతి, కొమురయ్య, చందర్, మనోజ్,తదితరులు పాల్గొన్నారు.



## యువ నాయకుడు ఉద్యమ కెరటం నాగెల్లి సురేష్ అస్తమయం

### కన్నీటి వీడ్కోలు పలికిన వర్ధన్నపేట యువత

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**



నియోజకవర్గ కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, తెలంగాణ ఉద్యమకారుడు నాగెల్లి సురేష్ అనారోగ్యంతో కన్నుమూశారు. 2009 మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల కోసం పోరాడారు. ముఖ్యంగా ఖి100 పడకల ఆసుపత్రి సాధన సమితిఖి ద్వారా పట్టణ ఆసుపత్రి తరలింపును అడ్డుకోవడంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం. సురేష్ అంతిమ యాత్రలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పరితపించే ఒక గొప్ప యువ నాయకుడిని వర్ధన్నపేట కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యాన్ని అందించారు. ఉద్యమకారుడిగా సురేష్ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు.

**సంతాపం వ్యక్తం పరిచిన చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**



నాగెల్లి సురేష్ అంత్యక్రియల్లో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి ,కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సురేష్ ఉద్యమ కారుడని, ఊరి అభివృద్ధి కోసం నిరంతరం తపించే వ్యక్తి అని కొనియాడారు. ముఖ్యంగా పట్టణంలో 100 పడకల ఆసుపత్రి సాధన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన్‌మంత్రి ధన్ ధాన్య యోజన అమలుపై సమీక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

యవసాయ, రైతుల సంక్షేమశాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలులో ఉన్న ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన (పీఎండీడీకెవై) కార్యక్రమ అమలుపై కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ పి.గోట్మారే వీడియోకాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ జిల్లా నుండి అదనపు కలెక్టర్ పి.పింకేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా గతంలో రూపొందించిన ఆరుసంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక అమలు పురోగతి, మండలస్థాయిలో లక్ష్యసాధన స్థితి, డ్యాష్‌బోర్డ్‌లో నమోదైన పురోగతి వివరాలు, భౌతిక, ఆర్థిక సాధనలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పథకంలో నిర్దేశించుకున్న ప్రధాన లక్ష్యాలు పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతర ఋణసదుపాయాలు కల్పించడం, ప్రత్యామ్నాయ పంటలసాగును ప్రోత్సహించడం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, సమగ్రనీటి యాజమాన్యం, వ్యవసాయరంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమీక్ష సమావేశంలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, మార్కెటింగ్‌శాఖ, సహకార విభాగం, భూగర్భ జలాలు, పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ, నాబార్డ్ ఇతర అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లాను పీఎండీడీకెవై అమలులో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేలా ప్రతీశాఖ సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో సమయపాలనతో లక్ష్యసాధన దిశగా కృషిచేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టంచేశారు.

# కబ్జాదారులనుంచి ప్రెస్టన్ భూములను కాపాడుకుందాం..

**- ఆస్తుల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలి**

**- ప్రెస్టన్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.ఎం.జాన్**





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కబ్జాదారుల కబంధహస్తాలనుంచి ప్రెస్టన్ ఆస్తుల పరిరక్షణకోసం జనగామ పట్టణ ప్రజలంతాకూడా సహకరించాలని ప్రెస్టన్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.ఎం.జాన్ కోరారు. జనగామ పట్టణంలోని ప్రెస్టన్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీపీఏ హోల్డర్, ప్రెస్టన్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.ఎం.జాన్ మాట్లాడుతూ ప్రెస్టన్ పాఠశాల స్థాపన, మిషనరీలు, జనగామ, హన్మకొండ ప్రాంతాల్లోచేసిన సేవలు, అలాగే మిషన్ ఆస్తుల వివరాలను వివరించారు. 1989లో ఐదు ప్రాంతాలకు చెందిన ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్ (పీఏబీసీ)పై దాఖలు చేసిన దీర్ఘకాలిక సి.ఎస్.నం.124కేసు ఒక కీలక మైలురాయిని చేరుకుందన్నారు. 1994లో మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ప్రకారం పిటిషనర్లకు తెలియకుండా పీఏబీసీ ఎలాంటి ఆస్తి లావాదేవీలు చేయకూడదని స్పష్టంచేసిందన్నారు. 1903లో అమెరికాకు చెందిన ఇద్దరు వ్యక్తులు జనగామ పట్టణంలో 61.31ఎకరాల స్థలాన్ని కొనుగోలుచేసి విద్య, వైద్యంకోసం సంస్థలు ఏర్పాటు చేయడంతోపాటు వసతిగృహాలు నిర్మించి ఈప్రాంతంలో విద్యావ్యాప్తికి విశేష కృషిచేశారన్నారు. కాలక్రమంలో సొసైటీల నిర్మాణం ఏర్పాటు జరిగిందని, కొంతమంది స్వార్థపరులు సొసైటీలో చేరి ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపించారు. భూముల టేనెంట్ విషయంలో సుప్రీంకోర్టు వరకు కేసు నడిచిందని అనంతరం రాజీమార్గంలో భూముల పంపకాలు జరిగాయని, మిగిలిన భూమి ప్రెస్టన్ విద్యాసంస్థలు, వసతిగృహాలు, క్రీడామైదానాలు యధావిధిగా ఉండాలని ఆదేశాలు ఉన్నాయని వారు తెలిపారు. తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో కోర్టును పక్కదారి పట్టించి భూమి కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంలో క్రైస్తవ సమాజం ఏకమైందని, భూముల రక్షణకు పోరాడుతుందన్నారు. డబ్బులు ఉన్నాయన్న భావంతో విద్యాసంస్థల అధిపతి తుమ్మ జగన్మోహన్‌రెడ్డి కొంతమందిని కలుపుకొని కబ్జాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. సమావేశంలో మిషన్ ఆస్తుల రక్షణకోసం జీపీఏ హెల్డర్‌గా కె.ఎం.జాన్, దేవదానం, డమేరా జేమ్స్, బక్కాప్రవీణ్, యేసుపాదం, వెంకటేష్, రాజరత్నం, తుడి ఆనంద్, సామ్యూల్‌కరుణాకర్, రాజ్‌కుమార్ రోడ్రిక్స్, ఫీల్డ్ ఎల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**రఘునాథపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి జాతీయరహదారి నుండి లోక్యతండా వరకు గిరిజన శాఖ ద్వారా రూ.12కోట్లతో నిర్మించిన బిటీ రోడ్డును ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ముందుగా జాతీయ రహదారివద్ద సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం యాపలగడ్డ తండా వద్ద ప్రారంబొత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యాపలగడ్డతండా, చర్ల తండా, సేవాలాల్ తండాలకు రిజర్వాయర్ ద్వారా ఇబ్బంది అవుతుందని త్వరలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ద్వారా సత్యనారాయణపురం వద్ద ఇండ్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. మండలంలో ఇంకా కొన్ని తండాలకు రోడ్లు వేయాల్సి ఉందని, అవి కూడా మంజూరై టెండర్‌దశలో ఉన్నాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయాని వెల్లడించారు. కుసుంబాయితండా రోడ్డు నుండి యాపలగడ్డతండా వరకు రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. యాపలగడ్డ తండా గ్రామానికి రెండో విడతలో 20ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మేకల నరేందర్, స్థానిక సర్పంచ్ గుగులోత్ మోతిలాల్, సర్పంచులు, గిరిజన శాఖ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– లబ్ధిదారులకు రూ.41.04లక్షల విలువైన చెక్కులు పంపిణీ..:**

రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 41మంది కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు 41లక్షల 04వేల 756రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అంతకుముందు మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఆడపిల్లలు పుట్టిన తల్లులు బాధపడకుండా ప్రభుత్వం భరోసా కల్పించేందుకు ఆడపిల్లలకు ఉపయోగపడే వస్తువుల కిట్ పంపిణి చేస్తుందని తెలిపారు. ఈరోజు ఆ కిట్ ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలాసంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్‌చందర్ రెడ్డి మేకలనరేందర్, తహసీల్దార్, ఎంపిడివో పాల్గొన్నారు.

## జనగామ వార్త



# జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు - డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి



**జనగామ టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం జనరల్ 3397మంది విద్యార్థులకు గాను 47మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3350మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 1083మంది విద్యార్థుల హాజరుకు గాను 90మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 993మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 4480మంది విద్యార్థులకు గాను 137మంది విద్యార్థులు గైర్హాజరు కాగా మొత్తం 4343మంది విద్యార్థులు (96.94శాతం) పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద, వి.శేఖర్, నర్మెటలోని పరీక్షాకేంద్రాన్ని సందర్శించారని, ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించినట్లు తెలిపారు. అదేవిధంగా బోర్డ్ అబ్జర్వర్‌లు పాలకుర్తి, కొడకండ్ల పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

# బొమ్మకూరు కాలువ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం బొమ్మకూరు కాలువ పనులను వారం రోజుల్లోగా పూర్తిచేసి మంగలి బండతండా వరకు నీరు అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. నర్మేట్ట మండలం హనుమంతపురం వద్ద బొమ్మకూరు ఎడమ ప్రధాన కాలువపనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కాలువలో చేపడుతున్న పూడికతీత పనులను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కాలువ ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తుంది, కాలువ ద్వారా ఎంత ఆయకట్టుకు సాగు నీరు అందుతుంది అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువలో ఉన్న పూడిక, చెట్ల తొలగింపు పనులను వారంరోజులలో పూర్తి చేసి మంగలిబండ తండావరకు సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ నరసింహారెడ్డి, నీటి పారుదలశాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరి గ్రామంలో ఎలుగుబంటి సంచారం

**-స్థానికుల భయాందోళన**

**-ఎలుగుబంటి కోసం ముమ్మరంగా గాలింపు**

చెన్నారావుపేట,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఎలుగుబంటి పంట పొలాల్లో సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్న సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ పరిసర ప్రాంతాల్లో గుట్టలు సమీపంలోనే ఏపుగా పెరుగుతున్న మొక్కజొన్న పంట పొలాలు విస్తరించి ఉన్నాయి. నిత్యం రైతులు కోతుల భారినుండి పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ బావుల వద్దకు వెళుతుంటారు. కాగా రెండు రోజులుగా మొక్కజొన్న పంట చేనులు పరిసర ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు తాము చూశామని పలువురు రైతులు పేర్కొన్నారు. కాగా గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామ పరిధిలోకి ఎలుగుబంట్లు వచ్చాయనే సమాచారంతో గ్రామస్తులు, రైతులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట బావుల వద్దకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.

-ముమ్మరంగా గాలింపు...

కాగా గ్రామంలోకి ఎలుగుబంటి వచ్చిందనే సమాచారంతో ఫారెస్టు పోలీసు యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. ఈ మేరకు ఫారెస్టు ఎఫ్ఎస్వో సరిత, ఎఫ్బీవో యోగేష్, సురేష్, అలాగే చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి, రెస్క్యూ టీమ్ సభ్యులు ఎం.స్వామి, ఈ.స్వామి, కొమురయ్య అలాగే వెటర్నరి సిబ్బంది సాంబరాజు, శివ, సంతోష్‌లతో పాటు స్థానిక రైతులు గ్రామ పంచాయతీ సిబ్బంది, గుట్ట



పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. వాహనాన్ని అందుబాటులో ఉంచుకొని యంత్రాంగం ఎలుగుబంటిని పట్టుకునే పనిలో నిమగ్నం అయ్యారు. స్థానిక రైతులతో విచారించి అందుకు సంబంధించిన ఆనవాళ్లను సేకరిస్తున్నారు. కాగా ఈ ప్రాంతానికి చిన్న పిల్లలు కాని, వృద్ధులు కాని, మహిళలు గాని రావడం సరికాదని ఆయా శాఖాధికారులు పేర్కొన్నారు. రైతులు గుంపులుగా వెళ్ళడం గాని, తమ చేతుల్లో ఇతర పనిముట్లు ఉంచుకోవడం ఎంతో మంచిదన్నారు.




## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు చెన్నారావుపేట మండలంలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. ఈ ఏడాది తొలిసారిగా విద్యాశాఖ మండలంలోని అమీనాబాద్ మోడల్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కాగా మండలంలోని మోడల్ కళాశాల కస్తూర్బా గురుకులం కళాశాల చెన్నారావుపేటలో కొనసాగుతున్న దుగ్గొండి సోషల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులంతా ఈ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. బాగా ఈ పరీక్షలు ఈనెల 25 నుండి మార్చి 16 వరకు జరగనున్నాయి. తొలిరోజు ఇంటర్ ప్రథమ 26న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం అవుతాయి కాగా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ చిట్టే జ్యోతి, డిపార్ట్మెంటల్ అధికారిని డాక్టర్ చంద్రకళలు తెలిపారు. 21 మంది విద్యార్థులకు గాను 28 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజర్ కావడం జరిగింది అన్నారు. అలాగే పోలీసు యంత్రంగా సైతం పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్న మోడీ ప్రభుత్వం

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు సామ్రాజ్యవాదులకు మోడీ ప్రభుత్వం అప్పగిస్తున్నదని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఏఐకేఎంఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగాయి.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇటీవల కాలంలో నూతన విత్తన చట్టం బిల్లు విద్యుత్ సవరణ బిల్లులను తీసుకువచ్చిందని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతే రైతుకు విత్తన ఉత్పత్తి చేసే హక్కును కోల్పోతాడని ఆయన అన్నారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థలు తయారు చేసిన విత్తనాలు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణ బిల్లు వల్ల విద్యుత్ రంగం కూడా పూర్తిగా ప్రైవేటు వర్గాల చేతిలోకి వెళుతుందని ఆయన తెలిపారు.ప్రైవేటు కంపెనీలకు సబ్సిడీలు ఇవ్వడం రైతుల ఉపయోగించే మోటార్లకు మీటర్లు బిగించే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. విద్యుత్ మీటర్లకు ప్రీపెయిడ్ పద్ధతి ద్వారా రీచార్జ్ చేసుకునే విధానం తీసుకొస్తుందని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతు సంఘాలు నిర్వహించే ఐక్య ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ 50 సంవత్సరాలు దేశంలో కరువు నెలకొన్న పరిస్థితుల్లో గ్రామీణ రైతాంగాన్ని ఆదుకోనుటకు నాటి ప్రభుత్వాల మీద పోరాటం చేసిన ఫలితంగా 2005 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చిందని దీని ఫలితంగా కోట్లాదిమంది కూలీలకు ఉపాధి దొరికిందని ఆయన అంటూ ఇటీవల మోడీ ప్రభుత్వం జి రాంజీ అనే నూతన ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు వచ్చిందని ఇది పేదల పేదలకు ఉండే పని హక్కును కాల రాసిందని ఆయన ధ్వజమెత్తారు. ఈ సదస్సులో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, బొమ్మెడ సాంబయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సంఘం జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, శ్యామల రమేష్, భీమ గాని మల్లన్న, మాచర్ల విజయ్, కొంపెల్లి సాంబయ్యలతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తి పంట సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త




పత్తి పంట సాగులో రైతులు వ్యవసాయ శాఖ సూచించే సస్యరక్షణ చర్యలు పాటించడం వల్ల తగిన ఫలితం ఉంటుందని నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి అన్నారు. పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్రీయ పతినత పరిశోదన వారి సౌజన్యంతో మండలంలోని జల్లి గ్రామంలో రైతులకు బుదవారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పత్తి సాగులో అధిక సాంద్రత విధానం పాటించడం ఎంతో మంచిదన్నారు. తద్వారా కూలీల ఖర్చు, పంట కాలం తగ్గుతుందన్నారు. యాంత్రీకరణ సాధ్యం అవుతున్నందున రైతులకు ఎంతో మేలు అవుతుందన్నారు.అలాగే గులాబి రంగు పురుగు ఉధృతికి సకాలంలో చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఏడాదిలో ఎక్కువగా పంట ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసి రైతులకు సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా.సిహెచ్.సౌమ్య, ఏవో గోపాల్‌రెడ్డి, కేవీకే యంగ్ ప్రొఫెషనల్ హర్షారెడ్డి, సాయిచంద్ రైతులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళాల సేకరణ



నల్లబెల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తెలంగాణ తొలి దశ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ (చిట్యాల) మండల కేంద్రంలోని విగ్రహ ఏర్పాటు కోసం సంబంధిత రజక సంఘం నాయకులు బుధవారం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని కొండాయల్పల్లి గ్రామానికి చెందిన శివ శంకర్ రైస్ మిల్ యజమాని మామిండ్ల వీరారెడ్డి రూ. 6116/ విరాళాన్ని అందజేశారు. ఐలమ్మ విగ్రహ దాతగా వీరారెడ్డి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు వైనాల వీరస్వామి. రాపాల లక్ష్మీనారాయణ. వైనాల జంపయ్య. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లపై అవగాహన



దుగ్గొండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రైతులు విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయని మండల వ్యవసాయాధికారి గాజుల శ్యామ్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో బుదవారం వివేకనంద గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఫార్మారిజిస్ట్రేషన్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సబ్సిడీ పనిముట్లపై వివరించారు. పంటలపై ఎరువులను ఎలా పిచికారి చేయాలో తెలిపారు. రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు వచ్చే విధంగా చేయాలన్నారు. భూసారం పెంపుకోసం ఆవుపేడ మూత్రం పిచాకారి చేసేనత నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజేష్, వివేకనంద గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లొల్లాటి రమేష్, ప్రధాన కార్యదర్శి నన్న నరేష్, సహాయ కార్యదర్శి మనోహర్, సభ్యులు బాలకృష్ణ, గడ్డి శివ రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి



చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలో బుదవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణి చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన కాసాని రమేష్, అనారోగ్యానికి గురికాక ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ.12వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరి అయింది. అట్టి చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాదావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కుర్ర వెంకటేశ్వర్లు, మెండె భద్రయ్య, జక్క రవి, మంద బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**కాటారం ఎస్పై శ్రీనివాస్**

**మాంటిస్సోరి హైస్కూల్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమం**

**సైబర్ నేరాలు, సీసీ కెమెరాలపై విద్యార్థులకు అవగాహన**



కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటానికి విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని కాటారం ఎస్పై శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మాంటిస్సోరి హైస్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పై ఆకుల శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానంగా మూడు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత మైనర్ డ్రైవింగ్ ప్రాణాంతకమని, విద్యార్థులు వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. "ఒక్క చిన్న పొరపాటు జీవితాలను మారుస్తుంది" కాబట్టి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. ఆన్‌లైన్ గేమింగ్, ఫేక్ జాబ్ ఆఫర్లు మరియు ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల పట్ల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. నేరాల నియంత్రణలో మరియు నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు థర్డ్ ఐ (మూడో కన్ను) లాగా పనిచేస్తాయని వివరించారు. ప్రతి విద్యాసంస్థ మరియు కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల భద్రత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారిని

టేకుమట్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామంలో బుధవారం టేకుమట్ల మండలం వ్యవసాయ అధికారిని కళ్యాణి వరి పొలాలను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారిని కళ్యాణి రైతులతో మాట్లాడుతూ. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పొలాలలో అగ్గితెగులు, కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నది. దీనివల్ల వరి పొలాల్లో తెల్ల కంకులు ఎక్కువగా వచ్చి రైతులు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అగ్గి తెగులు నివారణకు కాసుగామైసిక్ 2.5మి.లీ లేదా ఐసోప్రోథయొలెన్1.5మి.లీ నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాండం తొలిచే పురుగు నివారణకు కార్డ్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరోమ్ ట్రానిలి ప్రోల్ 60మి.లీ మందును నీటిలో కలిపి ఒక ఎకరాకి పిచికారి చేయాలి. దీని ద్వారా వరి పొలాలకు వచ్చిన తెగులును నివారించవచ్చని వ్యవసాయ అధికారిని కళ్యాణి అన్నారు. సుబ్బక్కపల్లె గ్రామ సర్పంచ్ బొద్దు రాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఎం రాహుల్, కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరిలో ఘనంగా యూకేజీ గ్రాడ్యుయేషన్ వేడుక

**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇదే తొలి అడుగు**

**పాఠశాల చైర్మన్ జోష్ నడు**

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



స్థానిక కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి హైస్కూల్‌లో బుధవారం సాయంత్రం 6 గంటలకు యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ (పట్టా ప్రదానోత్సవం) కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి మాంటిసోరి గ్రూప్ ఆఫ్ పాఠశాలల చైర్మన్ జోస్ నడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు వైస్ చైర్మన్ శీను జోష్, ఫైనాన్స్ డైరెక్టర్ నూకల శ్రీనివాసరావు, రాష్ట్ర బీజేపీ నాయకులు చల్ల నారాయణ రెడ్డి, డైరెక్టర్ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మరియు పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ సునీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. పిల్లల ప్రోత్సాహం.. సర్టిఫికెట్ల ప్రదానం... ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నేటి నుంచే ప్రారంభం కాబోతుందని ఆకాంక్షించారు. చిన్నారి విద్యార్థులు తమ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని పై తరగతులకు వెళ్తున్న తరుణంలో వారిని అభినందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను (గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్) అందజేసి, వారిని శాలువాలతో సత్కరించి ప్రోత్సహించారు. చిన్నారుల కేరింతలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య ఈ కార్యక్రమం కంటికి పండువలా సాగింది. తమ పిల్లలు గ్రాడ్యుయేషన్ గౌరవాన్ని అందుకోవడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చల్లా నారాయణ రెడ్డి, కామిడి వెంకట రెడ్డి, పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.



## నేటి నుంచి కొడవటంచలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సూర్య వాహనంపై ఊరేగనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి**

**ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ**



రేగొండ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మండలంలోని శ్రీ కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక పాల్గున మాసంలో బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇప్పటికే 12 కోట్ల 15 లక్షల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణం పూర్తికావస్తుంది. గత ఏడాది జాతర పూర్తయిన వెంటనే స్వామివారిని బాలాయాలంలో ఏర్పాటుచేసి ఆలయ పునర్నిర్మాణ పనులను పూర్తి చేశారు. గత వారం రోజుల క్రితం బాలయాలం నుండి స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భగుడిలో ఉన్న ప్రతిష్టాపన చేశారు. నేటి నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మహేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నుండి మార్చి 6 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ జాతరకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చి లక్ష్మీ నరసింహస్వామికి మొక్కులు చెల్లిస్తారు. గురువారం స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామికి స్వస్తి వచనము, శేషణ వాహన సేవ, అంకురారోహణము, సూర్య వాహన సేవ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.

## నిరుపేద క్రీడాకారునికి ఆర్థిక సాయం

రేగొండ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన యువ క్రీడాకారుడు పసుల రాజుకు భాగిర్తిపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. క్రీడల పట్ల ఆసక్తి, కృషి, ప్రతిభతో రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయికి ఎదుగుతున్న పసుల రాజును అభినందిస్తూ రూ.5,000 నగదు సహాయం అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. షబ్బీర్, భారతీయ జనతా పార్టీ భాగిర్తిపేట అధ్యక్షుడు దొడ్ల రత్నాకర్, గౌడ సంఘం అధ్యక్షుడు మెరుగు బాపు, ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, ఆర్ఎంపి మండల అధ్యక్షుడు సత్తెనపల్లి శ్రీధర్, వార్డ్ సభ్యుడు బాలాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహుకరణ

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:



రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28, మార్చి 1, 2 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన మ్యాదరి భూమయ్య. కుమారుడు జ్ఞాపకార్థం క్రీడాకారులకు దాదాపు 6000 విలువైన క్రీడా దుస్తులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, పిడి రాజయ్య, ఉపాధ్యాయులు టి వెంకన్న, ఎం రాజు, పి లలిత, శ్రీకళ అటెండర్ మజార్, సీనియర్ క్రీడాకారులు ఎండి రజాక్ మరియు విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామ ఆరేకుల యూత్ కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:

యూత్ అధ్యక్షుడిగా రంపిస రాజేందర్, ఉపాధ్యక్షులుగా కొలే శివాజీ, కొల్లూరి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎరబాటి మహేందర్, సహాయ కార్యదర్శులుగా నాగలగాని శివ, చెలిక అశోక్,రంపిస నాగరాజు, తిప్పారపు కిరణ్. కోశాధికారిగా నాగలగాని హనుమంతరావు, ముఖ్య సలహాదారులుగా ఆదర్ సండే నవీన్, లడే రాజు కార్యవర్గ సభ్యులుగా ఎర్రబాటి విజయ్లు, లాడే శివాజీ,తిప్పారపు పవన్ సాయి,నాగలగాని శ్రీరామ్, అదర్ సండే హరీష్, తిప్పారపు ప్రవీణ్, తిప్పారపు వినయ్,అద్నూరి వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు మోటె శ్రీదర్ తెలిపారు.

# జ్ఞాన సంపదకు విజ్ఞాన కేంద్రాలు గ్రంథాలయాలు

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

జ్ఞాన సంపదకు విజ్ఞాన కేంద్రాలుగా, భవితకు బంగారు బాట వేసే నిధి గ్రంథాలయాలు అని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జెసి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. విజ్ఞాన బండాగారాలుగా పేరొందిన గ్రంథాలయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చని, ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చన్నారు. జిల్లాలోని మున్సిపాలిటిలు, గ్రామ పంచాయతీలు వసూలు చేసిన గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి.శ్రీలత, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, వెంకటేష్, శ్యాంసుందర్, విజయ్ ఆనంద్, నిరంజన్, రఘు, అప్పారావు, కిషోర్, విక్రమ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కవితా సంకలనాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలు

**గార్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**



యువ కవి గన్నోజు ప్రసాద్ కలం నుండి జాలువారిన కవితా సంకలనాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్.పి కొలిపాక శ్రీనివాస్, భాషోపాధ్యాయులు అబ్దుల్ అజీజ్‌లు అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూరు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గన్నోజో ప్రసాద్ కవితా సంకలనాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలపై స్పందిస్తూ మానవీయ విలువలను పెంపొందించే లక్ష్యంతోనే తన కవిత్వం సాగిందన్నారు. వృత్తిరిత్యా ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే సాహిత్యంపై మక్కువతో మట్టి మనుషుల వేదనలు, సామాజిక అసనామతలను వస్తువులుగా తీసుకొని పాఠకుల ముందుకు తీసుకొచ్చాడని కొనియాడారు. అక్షరంతో నిత్యం ప్రయాణం చేసే భాషోపాధ్యాయులకు తోటి మిత్రుడు రచించిన ఈ పుస్తకాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాములు, శ్రీనివాస్, బిచ్చు, రజిని, అరుణబాయి, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ముగింపు సభను జయప్రదం చేయాలి

**గార్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**



శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 28న ఇల్లందు సింగరేణి గ్రౌండ్‌లో నిర్వహించే ముగింపు సభలో లంబాడ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దకిష్టాపురం సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో శ్రీ భోజ్ మహారాజ్ పాల్గొని ప్రజలను ఆశీర్వదిస్తారని, అదే విధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి పోరిక బలరాంనాయక్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పి, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**-సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్**

**బయ్యారం,పిబ్రవరి25,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. డాక్టర్ ఉస్మాన్ సూచనల మేరకు ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామ కార్యదర్శి అలీకి సూచించారు. వార్డు సభ్యులు బొమ్మకంటి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ధారా రఘుపతి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారాన్ని నియోజకవర్గంగా చేయాలి

**బయ్యారం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జెఏసి నాయకులు కోరారు. బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాల విభజన జరిగితే బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ మండలాలను కలుపుతూ బయ్యారాన్ని గిరిజన నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో నియోజకవర్గ సాధన కమిటీ చైర్మన్ బానోత్ చందర్‌నాయక్, కన్వీనర్ వర్స ప్రకాష్ దొర, భూక్య రవినాయక్, కొమిరె సాకి, బానోత్ మోహన్, ఎండి సుభాన్, తమ్మిశెట్టి రాందాస్, మేకపోతుల నాగేశ్వరరావు, పండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఆశా వర్కర్ల సన్మానం



**బయ్యారం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**

బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, ఉప సర్పంచ్ ఏనుగుల ఉమా లను సోమవారం ఆశా వర్కర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సమస్యలను సర్పంచ్‌కు వివరిస్తూ గ్రామంలో కొంతమంది ఇంట్లో వాడుకున్న నీటిని రోడ్డుపైకి వదలడం వలన దోమలు పెరిగిపోయి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వర్షాకాలం వచ్చేలోపు ప్రతి ఒక్కరు ఇంకుడుగుంతలు తీసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సర్పంచ్‌ను కోరారు. అనంతరం సర్పంచ్ శాంతి మాట్లాడుతూ పంచాయతీలో అన్ని వార్డులలో గెలిచిన వార్డు సభ్యుల సహకారంతో ప్రజల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భూలి, భాగ్య, ఆశా వర్కర్లు చేపూరి కళావతి, మాధవిలత, ఉమారాణి, నాగమణి, అంజమ్మ, లక్ష్మి, పద్మా తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రశాంతంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్,ఫ్రిబవరి25,ప్రభాతవార్త:**

ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలు మహబూబాబాద్ జిల్లాలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి సి.హెచ్ మధార్‌గౌడ్ తెలిపారు. జిల్లాలో 18పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యార్థులు పరీక్షలు వ్రాశారని తెలిపారు. జిల్లాలోని మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో సందర్శించి పరిశీలించారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, జిల్లా పరీక్షా అధికారులు తనిఖీలు నిర్వహించారు. మొదటి సంవత్సరం(జనరల్) పరీక్షలో 3317మంది విద్యార్థులకు గాను 3237 మంది పరీక్ష వ్రాయగా 80మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మొదటి సంవత్సరం(వొకేషనల్)పరీక్షలో 1042 మంది విద్యార్థులకు గాను 955మంది పరీక్ష వ్రాయగా 87మంది గైర్హాజరైయ్యారన్నారు. కాగా మొత్తం 4359మంది విద్యార్థులకు గాను 4192మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 167మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

## సబ్ స్టేషన్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్,ఉపసర్పంచ్

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 25.**



బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్ నాయక్ పర్యవేక్షించారు.గ్రామంలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడి ముందుగానే గ్రహించి గత రెండు సంవత్సరాలుగా పనిచేయని బోర్లని రిపేరు చేయించారు.గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కరెంట్ సబ్ స్టేషన్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ,ఇతర నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోషల్ సైన్సెస్ ఆర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

విశ్వవిద్యాలయం సోషల్‌సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు డీన్ ఆచార్య బి. సురేష్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఇంటిగ్రేటింగ్ ఎస్.డి.జీస్ ఫర్ వికసిత్ భారత్ 2047: అచీవ్‌మెంట్స్ అండ్ పాత్‌వేస్ అనే అంశంపై ఈ జాతీయ సదస్సు ఈనెల 26, 27 తేదీలలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరుగుతుందని, మొదటి రోజు ప్రారంభ సమావేశానికి వి.బాలకిష్టా రెడ్డి, చైర్మన్, తెలంగాణా కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని తెలిపారు. అలాగే రవీందర్ రేనా, ఆచార్యులు, డర్బాన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ కీలక ఉపన్యాసం అందించనున్నారు. ప్రారంభ సమావేశానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారు.ఈ రెండురోజుల జాతీయ సదస్సుకు విశ్వవిద్యాలయం బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు విస్తృతంగా హాజరుకావాలని సోషల్ సైన్సెస్ విభాగాల డీన్ ఆచార్య బి.సురేష్ లాల్ కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన యశస్విని ఝూన్సీ రెడ్డిలు

తొర్రూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



తొర్రురు పట్టణంలోని బీఆర్ గార్డెన్ లో నిర్వహించిన తొర్రురు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్ కుమార్తె సాద్వికపవన్ కుమార్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి లు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యతో కళకళలాడాలని ఆకాంక్షి ంచారు. కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యంగా ముచ్చటిస్తూ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,భద్రు నాయక్,నాయకులు మహబూబ్ రెడ్డి, బిక్షం గౌడ్, బొమ్మనబోయన వెంకన్న, తాళ్లపల్లి రమేష్,రాంబాబు, చిన్న కోటయ్య, బుచ్చి రాములు,ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యగారిపల్లి పంచాయతీకి లయన్స్ క్లబ్ విరాళం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ. 6 వేల విలువైన స్టీల్ బీరువాను మంగళవారం గ్రామపంచాయతీకి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ నేతృత్వంలో బహూకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మలిశెట్టి శోభన్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమని,గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వంతోనే కాకుండా, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే వేగంగా సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.కాగ జడ్సీ వెంకటరెడ్డి, పాస్ట్ జడ్సీలు చిర్ర యకాంతం గౌడ్, యర్నం శ్రీరాములు పాల్గొని లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శోభన్, పంచాయతీ కార్యదర్శి వాణి, హెచ్ఎం భాస్కర్ రెడ్డి, బెజ్జం ప్రేమ్ కుమార్, మారం సమ్మిరెడ్డి, వేముల శ్రీనివాస్, మామిడి సోమయ్య, గాజుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ - పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో మీటింగ్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అకాడమిక్ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు.ఈ సమావేశం ఈనెల26 మధ్యాహ్నం 3.00గంటలకు విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ భవనంలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ సెమినార్‌హాల్‌లో జరుగుతుంది. సమావేశంలో "అకాడమిక్ రిఫార్మ్స్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంప్లాయబిలిటీ, రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ ఐ ఐపీఆర్, ఇండస్ట్రీ లింకేజ్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్, ఎన్ఏఏసీ/ఎన్ఐఆర్ఎఫ్‌కు సంబంధించిన అంశాలు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్" వంటి ముఖ్య అజెండా అంశాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు అకాడమిక్ కోఆర్డినేటర్లు విధిగా హాజరుకావలసిందిగా రిజిస్ట్రార్ సూచించారు.

## పసిపాప మోనిక మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

ఇనుగుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రవర్ణాల వేధింపులు మరియు అమానవీయ చర్యల కారణంగా ప్రాణాలు కోల్పోయిన చిన్నారి మోనిక మృతి పట్ల ఇనుగుర్తి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ పెద్ద బస్టాండ్ వద్ద భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, మోనికకు నివాళులు అర్పించారు. ఇటీవల కొంతమంది చేసిన దాడిలో పసిపాప మోనిక మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.. ఈ ఘటన నాగరిక సమాజం తలదించుకునేలా ఉందని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. మోనిక మృతికి కారణమైన అగ్రకులోన్మాదులను వెంటనే గుర్తించి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షి ంచాలి. చిన్నారిని కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం భారీ పరిహారం ప్రకటించాలన్నారు. మోనిక మరణం కేవలం ఒక కుటుంబానికి జరిగిన నష్టం కాదు, ఇది మానవత్వానికి జరిగిన గాయమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమమంలో సంఘ అధ్యక్షులు పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మాంకాళి సలీం రామ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దార్ల రాంమూర్తి, బేతమల్ల చంద్రయ్య, గుజ్జునూరి బాబురావు, పింగిళి శ్రీనివాస్, గుజ్జునూరి వెంకన్న, కొట్టం రాము, మలిశెట్టి శ్యామ్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితునీ అరెస్ట్

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి చోరీ కేసులో నిందితుని అరెస్టు చేసి డబ్బులు రికవరీ చేసినట్లు సిఐ పులి రమేష్ తెలిపారు. ఈనెల 18 రోజున మండలంలోని దామర గ్రామంలో ఆవుల సంపత్, ఇంటిలో ఎవరు లేని సమయం చూసి బీరువా పగలగొట్టి చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో చోరీ కేసును చేదించారు. వర్ధన్నపేట మండలం, దమ్మన్నపేట గ్రామానికి చెందిన బెల్లి సందీప్ ఎఫ్ జెడ్ ద్విచక్ర వాహనంపై పారిపోతుండగా నిందితుని అదుపులో తీసుకొని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకొని డబ్బును రికవరీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుని వద్ద నుండి 47 వేల రూపాయలను రికవరీ చేసి కోర్టుకు రిమాండ్ నిమిత్తం పంపించారు. ఈ కేసులో చాకచక్యంగా పనిచేసే రెండు రోజుల్లోనే దొంగను దొరక పట్టినందుకు ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ విఠల్రావు, బక్కయ్య, సుమన్, రంజిత్, అఖిల్, లను సిఐ పులి రమేష్ అభినందించారు.

# తొర్రూరు వార్త

## ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం

నెల్లికుదురు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్‌ను మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించినట్లు కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ....శ్రీరామగిరి గ్రామానికి నూతన ఉపసర్పంచ్‌గా రామగిరి సుమన్ ఎన్నికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదురి ప్రశాంత్,గ్రామపార్టీ అద్యక్షులు బెల్లి నర్సయ్య,యాదవ సంఘం నాయకులు పోతురాజు యాకన్నతో కలిసి గ్రామాభివృద్దికి సంపూర్ణ సహాయసహకారాలు అందించాని కోరినట్లు తెలిపారు.

## విద్యార్ధులు క్రీడల్లో రాణించాలి ఎంపిడిఓ కుమార్

**మోడల్ కళాశాలలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం**

నెల్లికుదురు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



విద్యార్ధులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్ధానిక ఎంపిడిఓ సింగారపు కుమార్ విద్యార్ధులకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ జూనియర్ క్రీడా ప్రాంగణంలో కేంద్రప్రభుత్వం మేర భారత్ వరంగల్ కేంద్రంలో ఆద్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్ధాయి క్రీడా పోటీలను స్ధానిక సర్పంచ్ పులి వెంకన్న, కశాల ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు,క్రీడల ఉపాద్యాయుని, ఉపాద్యాయులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యార్ధుల క్రీడల పట్ల అవగాహాణ కలిగి ఉండాలని,క్రీడలతో మానసికోల్లాసం,శారీరక పెరుగుదల కలుగుతుందన్నారు.నెల్లికుదురు బ్లాక్ స్ధాయిలో అర్హత సాధించిన క్రీడాకారులు జిల్లా స్ధాయికి,అనంతరం ఉన్నతస్ధాయిలో నిర్వహించే క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఈటి కొంరయ్య,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర్,వివిద బ్లాక్‌ల నుండి విచ్చేసిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ

హసన్ పర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల కేంద్రంలో బుధవారం అర్హులైన రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి ఏడి ఆదిరెడ్డి హాజరై పనిముట్ల పంపిణీ చేపట్టాడు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద, రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసినటువంటి సబ్సిడీ ఇస్తున్నటువంటి రూటువ్వేర్ లు , వ్యవసానికి సంబంధించిన పరికరాలు అర్హులైన హసన్ పర్తి మండల పరిధిలోని రైతులకు అందించారు . ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని అనురాధ, తహసిల్దార్ కిరణ్ కుమార్ , ఎంపీడీవో సుమనాదేవి , హసన్ పర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి , 66 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ ,ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్ చిర్ర విజయ్ కుమార్, జోరుక పూల, పెద్దమ్మ నరసింహా రాములు, గరిగే రాజు, జన్ను అశోక్ ,బిగుళ్ల సురేష్ ,బత్తుల స్వాతి ,మట్టడ భారత్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండలంలో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు వార్షిక పరీక్షలు మార్చి 13 వరకు కొనసాగనున్నాయి. కాగా పరీక్షల షెడ్యూలు ప్రకారం బుధవారం ప్రథమ సంవత్సర పరీక్షతో వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రంలో ఆ కళాశాల విద్యార్థులతో పాటు మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా బాలికట గురుకుల కళాశాల, మర్రిమిట్టలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మొదటి రోజు బుధవారం 248 మంది ప్రథమ సంవత్సర విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఒకరు గైర్హాజరైనట్లు పరీక్షా కేంద్రం సిఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలో పోలీసులు బందోబస్తు నిర్వహించగా వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేసారు. ఇదిలా



ఉండగా ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు సందర్శించి పరిసరాలు పరిశీలించి తమ సిబ్బందికి పలు సూచనలు చేసారు.

## టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులకు వేతన శ్రేణి కల్పించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**



:రెవెన్యూశాఖలో కమిషనర్ కార్యాలయం, జిల్లా పరిపాలనాధికారి, మండల రాజస్వ అధికారి మరియు తహశీల్దార్ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులను యథావిధిగా కొనసాగిస్తూ వారికి వేతన శ్రేణి కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులు గజిటెడ్ అధికారుల సంఘం నాయకులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు , సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 632 మంది టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకుల సేవలను నిలిపివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. వారిని యథావిధిగా విధుల్లో కొనసాగిస్తూ వేతన శ్రేణి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజావాణి సేవలు, రేషన్ కార్డుల జారీ, కళ్యాణ లక్ష్మి ౖ వంటి సంక్షేమ పథకాల అమలు, ఇతర ప్రభుత్వ సేవల నిర్వహణలో టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకుల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. వారి సేవలు లేకుండా రెవెన్యూశాఖలో పరిపాలన వ్యవస్థ సజావుగా సాగడం కష్టమని పేర్కొన్నారు.టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులు ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందినవారని, వారి సేవలు నిలిపివేస్తే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వారికి వేతన శ్రేణి కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సి. జగన్ మోహన్ ప్రసాద్, జిల్లా కోశాధికారి కంచనపల్లి శ్రీకాంత్, నాయకులు ఆర్. గణేశ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే విజేతలకు అభినందనలు

**త్రిపురారం,ఫిబ్రవరి 25. ప్రభాతవార్త:.**

ఖమ్మంలో ఇటీవల నిర్వహించిన అండర్ 14 ఇంటర్ స్టేట్స్ స్కూల్ గేమ్స్ లో మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులుఉమ్మడి సైదిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కరాటే శిక్షణలో ఆత్మస్థైర్యంతో పాటు మానసికంగా ఆత్మ రక్షణకు దోహదపడతాయన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రసన్న, దీపిక గోల్డ్ మెడల్స్ సాధించగా అక్షర, స్వాతి, దీక్షి త బ్రౌన్స్ మెడల్స్ సర్టిఫికెట్స్ సాధించినట్లు పైన తెలిపారు. రాణీ లక్ష్మీ ౖబాయి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలకు మూడు నెలల పాటు కరాటే శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో వారికి మంచి గుర్తింపు అవార్డు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఎందుకు సహకరించిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, తదితరులున్నారు.

## మంత్రి కోమటిరెడ్డి కార్యాలయం కు వినతి పత్రం అందజేత

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల రోడ్ల దుస్థితిని పరిష్కరించాలంటూ పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ నుండి తుంగగూడెం, జాజిరెడ్డిగూడెం–నల్లగుంట మీదుగా పర్సయపల్లి స్టేజి, జాజిరెడ్డిగూడెం నుండి కొత్తగూడెం, జనగాం హైవే నుండి వేల్పుచర్ల–తనంచర్ల, నకిరేకల్ హైవే నుండి బొల్లంపల్లి, అర్వపల్లి నుండి కాసర్లపహాడ్–కొమ్మాల, రామన్నగూడెం నుండి చాకలి గూడెం–కొత్తగూడెం వంటి మార్గాల్లో రోడ్ల నిర్మాణం లేక ప్రజలు భారీ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.గతంలో కొంత భాగంలో రోడ్లు నిర్మాణం చేసినప్పటికీ, ఇప్పుడు అవి పూర్తిగా దెబ్బతినిపోవడంతో గుంతలమయం అయ్యాయని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్నవారు, గర్భిణీలు, పాఠశాల విద్యార్థులు, రైతులు, కూలీలు, ఇతర గ్రామాలకు ప్రయాణించే ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆర్ బి శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఈ రోడ్లను పునర్నిర్మాణం చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలంటూ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలి

**ౕసంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల లో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మెరిట్ రివిజన్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ ఏపిడి జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో ముందుండాలని విద్యార్థి దశలో సరైన మార్గదర్శకత్వం ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. ముఖ్యంగా పరీక్షల ముందు పునఃశ్చరణకు ఇవి దోహదపడతాయని తెలిపారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు మాట్లాడుతూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన మెరిట్ రివిజన్ పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, డిఆర్డిఏ మండల సిసి విష్ణు, సీపీఐ మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ దుబ్బాక భాస్కర్, జర్నలిస్టులు కలకొండ సంజీవ, చిలివేరు సంజీవ, ఈద మల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మామ స్వామి ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బుధవారం వారి నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ పావని రమేష్ గౌడ్ దంపతులను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ నాయకులు ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, రండి నరసింహ, రెహమాన్, దాసరి మనోహర్, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## అకాల వర్షానికి కుప్పకూలిన మొక్కజొన్న

**కొత్తగూడ ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :**

ఒక్క సారిగా ఈదురు గాలులతో బుధవారం కురిసిన అకాల వర్షంకు మండలంలోని జనవానిగూడెం, కుందనపల్లి, కొత్తపెల్లి, మైలారం, రౌతుగూడెం, గుంజేడు, రైతాంగానికి గ్రామాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించడంతో మొక్క జొన్న నెలకులడంతో రైతన్న ఆశలు అడిఆశలు మిగిచి అప్పుల కుప్పలో నెట్టిందని కుందనపల్లి గ్రామానికి చెందిన రైతు మద్దెల శరత్ నాలుగు ఎకరాల మొక్కజొన్న నేల రాలిపోవడంతో లబోదిబోమని తల బాధ కుంటున్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని పల సంఘాలు డిమాండ్ చేశాయి.

## ప్రశ్నిస్తున్న నాగజ్యోతి పై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతున్నారు

**: బి ఆర్ ఎస్ కొత్తగూడ ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**



: ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఉనికిని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. బుధవారం చరవానిలో విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగజ్యోతి ప్రజల కోసం ప్రశ్నించిన ప్రతీసారి అక్క మీద కాంగ్రెస్ నాయకులు తమ అక్కసును వెళ్లగక్కుతున్నారని, కాంగ్రెస్ నాయకుల ఏడుపే నాగజ్యోతి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు.హరీష్ రావు దేవన్నపేట పంప్ హౌజ్ ను సందర్శించి ప్రభుత్వానికి సూచనలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి దేవాదుల ప్రాజెక్టు పై సోయి లేదని దేవాదుల ప్రాజెక్టును బి ఆర్ ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో ఒక పైసా నిధులు కేటాయించలేదని, మోటర్లు కూడా ఆన్ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు కమీషన్లు దండుకోవడం కోసమే కాలయాపన చేస్తూ ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు.

## పాయిరాల శరత్ యాదవ్ కు జబర్దస్త్ రాజమోళి సన్మానం

**కేసముద్రం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త...**

.కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామంలో ఇటీ వలే కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు జరగగా బిఆర్ఎస్ నుండి 6 వ వార్డు నుండి పోటీ చేసిన పాయిరాల శరత్ యాదవ్ గెలుపొందగా వారికీ జబర్దస్త్ సెలబ్రిటీ రాజమోళి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయి తినిపించి,శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అమీనాపురం బిఆర్ఎస్ కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**కొత్తగూడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



పదవ తరగతి విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించెందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశిరాంనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర స్పోర్ట్స్ పాఠశాలను, గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు తెలిపారు. అనంతరం గిరిజన బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన వివరాలను మెనో పకారంగా పెడుతున్నారని తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు. భోజనాలు రుచికరంగా ఉండడంతో వార్డెన్ అనుషను మెచ్చుకున్నారు. ఇదే విధంగా మెనో పాటించాలని సూచించారు. ఆయన వెంట హెచ్ డబ్ల్యూ ఓ ప్రభాకర్, హెచ్ఎంలు సారయ్య, ఆదిలక్షి ౖ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో భూ నిర్వాసితుల భేటీ

**పాల్గొన్న టీఎస్ జెన్కో సిఎండి, డైరెక్టర్**

**మల్హర్ రావు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల ( కాపురం ) గ్రామాలలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గని పరిధిలోని డేంజర్ జోన్ ప్రజలు బుధవారం గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు తో హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీఎస్ జెన్కో సిఎండి ఎన్. హరీష్, జెన్కో డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భూ నిర్వాసితులు గత దశాబ్ద కాలంగా రాము అనుభవిస్తున్న బాధలను మంత్రి శ్రీధర్ బాబు మరియు జెన్కో అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. భూ నిర్వాసితుల సమస్యలను సావధానంగా విన్న మంత్రి శ్రీధర్ బాబు సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని జెన్కో అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన టీఎస్ జెన్కో సిఎండి హరీష్ సమావేశంలో కీలక నిర్ణయాలను వెల్లడించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ 201112 సంవత్సరంలో నిర్వహించిన సర్వే ఆధారంగా తమ వద్దనున్న సమాచారం ప్రకారం అప్పటి డేంజర్ జోన్ లోని 1088 ఇండ్లకు మరియు 230 ఎకరాల భూమి కి సంబంధించిన భూనిర్వాసితులకు పరిహారం మరియు పునరావాసం కల్పిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ఎనిమిదేళ్లుగా భయం గుప్పిట్లో బతుకుతున్న బాధితుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు, మరియు సమస్య పరిష్కార కోసం కృషిచేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్లకు భూనిర్వాసితులు మరియు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎన్ఆర్‌జీఈఎస్ రాష్ట్ర కౌన్సిలర్ దండు రమేష్, సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు, కేసారపు చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, మాజీ సర్పంచ్ దన్నపునేని అశోక్ రావు, వార్డు సభ్యులు పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, ఇందారపు శ్యామల శ్యాం కుమార్, కాంగ్రెస్ యూత్ నాయకులు బండి రణధీర్ రావు, తాడిచర్ల భూ నిర్వాసితులు కేసరపు రవి, ఆర్ని ఉదయ్, తాంద్ర మల్లేష్, మహిళలు, జంజర్ల విజ్జక్క, కుర్రి దేవక్క, చాట్ల పెళ్లి రాజలక్ష్మి ్మ, చాట్లపల్లి లక్ష్మి ్మ, బూడిదలక్ష్మీ ్మ, బీర్నేని బానేషా, కాజీపేట స్వప్న, దేవర గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు

# మహిళా సమైక్య భవనానికి భూమిపూజ

**- పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 25**

బుధవారం ఆత్మకూరు మండలం మల్కపేట గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు మహిళా సమైక్య భవనం కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామన్నారు. అలాగే పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, చిన్న పరిశ్రమలు స్థాపించేందుకు కూడా వడ్డీ రహిత రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. మహిళల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష ్యమని ఆయన స్పష్టం చేశారు.



# ఆధునిక గ్లోబల్ వ్యాపార నిర్వహణ లో సమకాలీన సమస్యలు

**- కేయూ వీసీ ప్రొ. ప్రతాప్ రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో జరిగిన రెండు రోజుల జాతీయ సెమినార్ కు ముఖ్యఅతిథిగా హాజరై ఆచార్య కేయువిసి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న 21వ శతాబ్దంలో గ్లోబల్ వ్యాపార నిర్వహణ విధానాలు గణనీయమైన మార్పులకు లోనవుతున్నాయి. 1990 తర్వాత ఆర్థిక స్వేచ్ఛీకరణ వేగం పెరగడం, 2000 తర్వాత డిజిటల్ విప్లవం విస్తరించడం, 2020 సమయంలో మహమ్మారి ప్రభావం తీవ్రతరమవడం వంటి పరిణామాలు ప్రపంచ వ్యాపార వ్యవస్థను కొత్త దిశలో నడిపించాయన్నారు. ప్రపంచ వ్యవస్థ మొత్తం వ్యాపార రంగంతో అనుసంధానమై ఉందని, అంతర్జాతీయ వాణిజ్య విధానాలు దేశాల ఆర్థిక స్థితిగతులను ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేసిన బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ కామర్స్ ప్రొఫెసర్ ఆనంద్ పవర్ మాట్లాడుతూ మార్కెట్ విస్తరణలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యాపార విస్తరణ ప్రధానంగా ఆన్‌లైన్ వేదికల ద్వారానే సాగుతోందని, డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలు సంస్థల విజయానికి దారితీస్తున్నాయని వివరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మారినకాల పరిస్థితుల్లో వ్యాపార కార్యకలాపాలు డిజిటల్ వేదికలపై విస్తరించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ రాజేందర్, కామర్స్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నరసింహా చారి, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ ప్రసంగించారు. విభాగ అధ్యాపకులు పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.



# పంకెన కేజీబీవీలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మెనూ పాటించకుంటే చర్యలు తప్పవు**

**కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ హెచ్చరిక**

**పలిమెలలో భవన నిర్మాణ పనుల పరిశీలన**

**పలిమెల, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని సౌకర్యాలు, రికార్డుల నిర్వహణను ఆయన నిశితంగా పరిశీలించారు.

**నాణ్యమైన భోజనం అందించాలి..**

తనిఖీలో భాగంగా సబ్ కలెక్టర్ పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్, స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రికార్డుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. విద్యార్థినుల ఆరోగ్య విషయంలో రాజీ పడకూడదని సూచించారు.

**నిర్మాణ పనులు వేగవంతం చేయాలి...**

అనంతరం పలిమెల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ కాంప్లెక్స్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ సందర్శించారు. పనుల పురోగతి గురించి పబ్లిక్ హెల్త్ డి.ఇ సాయిలును అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడొద్దని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్, ఏ.ఈ సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, కేజీబీవీ ఉపాధ్యాయ బృందం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ఆరుగురు రిమాండ్

**బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 25.**



బయ్యారం మండలంలో గత డిసెంబర్ నెలలో ఓ మైనర్ బాలికపై మండలానికి చెందిన వివాహితుడు అత్యాచారానికి పాల్పడగా గర్భం దాల్చడంతో మైనర్ బాలికకు అబార్షన్ చేయించిన ఘటనలో బయ్యారం మండల కేంద్రానికి చెందిన సైదులు బాబు అనే వ్యక్తిపై దీనికి సహకరించిన మహిళపై గతంలో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో మిగతా ఆరుగురుపై పోలీసులు పూర్తి స్థాయి విచారణ చేసి గత డిసెంబర్ లో మైనర్ బాలికకు అబార్షన్ చేసిన ఆయుష్ ఆసుపత్రి డాక్టర్ నన్నపనేని అంజన్ కుమార్, సహకరించిన సిబ్బంది సిల్వర్ అరుణ, దున్నపోతుల వెంకటరమణ, ఎల్లంకి మహేష్, లునవత్ నరేష్, విజయ్ లను బుధవారంరిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కేయూ మహిళల క్రాస్ కంట్రీ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ మహిళా జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంగళూరులోని మంగుళూరు యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.

